www.siddipetpower.com

# సిద్దిపేట పవర్

తెలుగు దినపత్రిక

SIDDIPET POWER TELUGU DAILY

సంపుటి: 01 | సంచిక: 150 | హైదరాబాద్ | మంగళవారం | 23-09-2025 | పేజీలు: 05 | ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు

## కారు పార్టీ అక్రమంగా తెచ్చిన లగ్జరీ కార్లపై నడుస్తోందా?

**హైదరాబాద్ సెప్టెంబర్ 22(సిద్దిపేట పవర్):**

కారు పార్టీ అక్రమంగా తెచ్చిన లగ్జరీ కార్లపై నడుస్తోందా? అని కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. ఈమేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. "లగ్జరీ కారు స్కామ్ నిందితుడు బసరత్ ఖాన్ దిగుమతి చేసిన ల్యాండ్ క్రూజర్లలో కేటీఆర్ ఎందుకు తిరుగుతున్నారు? ఆ కార్లు కేసీఆర్ కుటుంబానికి సంబంధించిన కంపెనీల పేర్లతో ఎందుకు రిజిస్టర్ అయ్యాయి? మార్కెట్ ధర చెల్లించారా? లేదా తక్కువగా చూపించి కొనుగోలు జరిగిందా?

పేమెంట్లు బినామీ పేర్లతో జరిగాయా? నకిలీ ఆదాయమా? లేదా మనీలాండరింగ్ ద్వారానా?



ఈ స్కామ్‌లో కేసీఆర్ కుటుంబం నేరుగా ప్రయోజనం పొందినట్లు అనుమానించాల్సి వస్తోంది. వాస్తవాలు బయటకు రావాలి.. సంబంధిత శాఖలు దర్యాప్తు చేయాలి" అని బండి సంజయ్ అన్నారు.



# భూములు, ఆస్తుల ధరలు బూమ్!

**వచ్చే నెల నుంచే కొత్త విలువలు అమల్లోకి?**

**ఆదాయం పెంపే లక్ష్యంగా రిజిస్ట్రేషన్ల శాఖ కసరత్తు**

- ఖాళీ స్థలాల విలువలు 150 శాతం మేరకు పెరిగే చాన్స్
- అపార్ట్‌మెంట్లలోని ఫ్లాట్ల విలువలు కూడా 50 శాతం పెరుగుదల
- వ్యవసాయ భూముల కనీస విలువ ఎకరం రూ.3 లక్షలుగా ఖరారు
- విలువల సవరణ కోసం సబ్ రిజిస్ట్రార్లకు ప్రత్యేక ఫార్మాట్ పంపిన ప్రభుత్వం



2

## సింగరేణి కార్మికులకు లాభాల్లో వాటా..

**ఒక్కో కార్మికుడికి లక్షల్లో బోనస్**

- సింగరేణి కార్మికులకు బోనస్ ప్రకటించిన ప్రభుత్వం..
- సింగరేణి లాభం రూ.2,360 కోట్లు..
- లాభాల్లో 34 శాతం కార్మికులకు బోనస్..
- ఒక్కో కార్మికుడికి రూ.1,95,610 బోనస్..
- కాంట్రాక్ట్ కార్మికులకు రూ.5,500 బోనస్..
- మొత్తం కాంట్రాక్ట్ కార్మికులకు రూ.819 కోట్ల బోనస్ ఇస్తున్నాం: సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ సెప్టెంబర్ 22(సిద్దిపేట పవర్):**

తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో సింగరేణి కార్మికుల లాభాల వాటా ప్రకటన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరుకాగా.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వివేక్ వెంకట స్వామి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, హర్కర వేణుగోపాల్, ఎంపీలు రఘురాం రెడ్డి, బలరాం నాయక్, సింగరేణి సీఎండీ బలరాం, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సింగరేణి 202425 ఆర్థిక సంవత్సరంలో సాధించిన లాభాలలో కార్మికులకు ..మిగతా 2లో

# హైకోర్టు ఆదేశాలను బేఖాతరు

**సెలవు దినాల్లో కూల్చివేతలపై కేటీఆర్ తీవ్ర విమర్శలు**



**హైదరాబాద్ సెప్టెంబర్ 22(సిద్దిపేట పవర్):**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదలపై బుల్డోజర్లతో దాడులు చేస్తోందని, ఇది పూర్తిగా హైకోర్టు ఆదేశాలను ఉల్లంఘించడమేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విమర్శించారు. సెలవు దినాల్లో ఎలాంటి కూల్చివేతలు చేపట్టవద్దని ఉన్నత న్యాయస్థానం స్పష్టంగా చెప్పినా, ప్రభుత్వం వాటిని పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు. ఈరోజు జూబ్లీహిల్స్ నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ ..మిగతా 2లో

- హైకోర్టు ఆదేశాలను ప్రభుత్వం ఉల్లంఘిస్తోందని ఆరోపణ
- బుల్డోజర్ కేవలం పేదల ఇళ్లపైకే వెళుతోందన్న కేటీఆర్
- మంత్రులు, పెద్దల నిర్మాణాలను వదిలేశారని విమర్శ
- కూల్చేసిన కార్యకర్త ఇంటిని తిరిగి కట్టిస్తానని హామీ



## సమస్యలు తీరకుంటే ఆ ఎన్నికలు బహిష్కరించండి

- కేటీఆర్‌ను కలిసిన నల్గొండ, సూర్యాపేట జిల్లాల ఆర్ఆర్ఆర్ బాధితులు
- ఆర్ఆర్ఆర్ బాధితులు ఐక్యంగా ఉండాలన్న కేటీఆర్
- స్థానిక సంస్థల ఎన్నికలు బహిష్కరిస్తే సమస్య ఢిల్లీ వరకు వెళుతుందని వ్యాఖ్య

2

## సింగరేణి లాభాలకు ఎసరు.. కార్మికుల వాటాను మళ్లిస్తున్నారు

- సింగరేణి బోనస్‌పై రేవంత్ సర్కారును విమర్శించిన హరీశ్‌రావు
- మొత్తం లాభంపై కాకుండా వాటా తగ్గించి బోనస్ ఇస్తున్నారని ఆరోపణ
- శాతాలు పెంచి కార్మికులను మోసం చేస్తున్నారని ఫైర్



2

## ఎలాంటి సాయం కావాలన్నా ప్రభుత్వం సిద్ధం

**మాజీ డీఎస్పీ నళిని ఇష్యూ పై స్పందించిన సీఎం రేవంత్**



3

## వడివడిగా స్థానిక అడుగులు

**బీసీ రిజర్వేషన్లపై కసరత్తు షురూ..**

**ఓటర్ల జాబితాలపై కులాలవారీగా మార్కింగ్**

- సీఎస్ నుంచి గ్రామ కార్యదర్శి వరకు ఏర్పాట్లలో నిమగ్నం
- జిల్లా కలెక్టర్లతో సీఎస్ వీడియో కాన్ఫరెన్స్
- రిజర్వేషన్లు, బ్యాలెట్ పేపర్లు, పోలింగ్ బూత్‌లు తదితరాలపై సూచనలు



2

## యుద్ధం అక్కర్లేదు... పీవోకే మనదే

- మొరాకో పర్యటనలో భారతీయ సమాజాన్ని ఉద్దేశించి రాజ్ నాథ్ ప్రసంగం
- పీవోకే ప్రజలు మేం కూడా భారతీయులమే అంటున్నారని వెల్లడి
- పీవోకే తనంత తానే భారత్‌లో విలీనం అవుతుందని వ్యాఖ్యలు



3

## 923 ఎకరాలను భూములను రక్షించాం

- ఇప్పటి వరకు 923 ఎకరాలను ఆక్రమణల నుంచి రక్షించామన్న కమిషనర్
- హైదరాబాద్ నగరంలో దాదాపు 60 చెరువులు కనుమరుగయ్యాయన్న కమిషనర్
- డీఆర్ఎఫ్ బృందాలను పెంచుతామన్న రంగనాథ్



2

## అమెరికాతో దౌత్యంలో కేంద్రం విఫలం

- అమెరికా నిబంధనల వల్ల మన వాళ్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్న పొన్నం
- విదేశాల్లో ఉన్న 100 మంది భారతీయ సీఈఓలు దేశానికి సేవ చేయాలని పిలుపు
- తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని విదేశాల్లోని రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి



2

## ట్రంప్ హెచ్-1బీ వీసా దెబ్బ

- ట్రంప్ హెచ్-1బీ వీసా నిర్ణయంతో తీవ్ర గందరగోళం
- టేకాఫ్‌కు ముందు ఎమిరేట్స్ విమానం దిగేసిన భారతీయులు
- మూడు గంటల పాటు ఆలస్యమైన విమాన ప్రయాణం



3



## వడివడిగా స్థానిక అడుగులు

- సీఎస్ నుంచి గ్రామ కార్యదర్శి వరకు ఏర్పాట్లలో నిమగ్నం
- జిల్లా కలెక్టర్లతో సీఎస్ వీడియో కాన్ఫరెన్స్
- రిజర్వేషన్లు, బ్యాలెట్ పేపర్లు, పోలింగ్ బూత్‌లు తదితరాలపై సూచనలు
- బీసీ రిజర్వేషన్లపై కసరత్తు షురూ.. ఓటర్ల జాబితాలపై కులాలవారీగా మార్కింగ్

**హైదరాబాద్ సెప్టెంబర్ 22(సిద్దిపేట పవర్):**

ఎంత వీలుంటే అంత త్వరగా స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యే దిశలో వడివడిగా అడుగులు పడుతున్నాయి. ఈ ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం నుంచి సానుకూల సంకేతాలు వెలువడిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నుంచి గ్రామ కార్యదర్శి వరకు అన్ని స్థాయిల్లోని ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమైంది.

ఎన్నికల తేదీలను ప్రభుత్వం ఏ క్షణంలో ఖరారు చేసినా నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలని, ఈ మేరకు యుద్ధ ప్రాతిపదికన అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని సీఎస్ కె. రామకృష్ణారావు ఆదివారం ఇచ్చిన ఆదేశాలతో పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్, జిల్లా కలెక్టర్లు, జెడ్పీ సీఈవోలు, డీపీవోలు, గ్రామ కార్యదర్శులందరూ తాము నిర్వహించాల్సిన బాధ్యతల్లో మునిగిపోయారు. ఒకట్రెండు రోజుల్లోనే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే జీవో విడుదలవుతుందని, ఆ తర్వాత వారం రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందని తెలుస్తోంది.

**రెండు రోజుల్లో కులాల మార్కింగ్ పూర్తి**

సీఎస్ ఆదివారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రిజర్వేషన్ల ఖరారు, బ్యాలెట్ పేపర్లు, పోలింగ్ బూత్‌లు, ఇతర అన్ని ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. మరోవైపు ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని శనివారం రాత్రే కలెక్టర్లను పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ డైరెక్టర్ సృజన ఆదేశించారు. రిజర్వేషన్లపై ప్రభుత్వం జీవో ఇచ్చిన తర్వాత నాలుగు రోజుల్లోనే రిజర్వేషన్లను ఖరారు చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

పంచాయతీ కార్యదర్శులు వార్డుల వారీ ఓటర్ల జాబితాల్లో ఎస్టీ, ఎస్సీ, బీసీ కులాలను మార్క్ చేసుకునేలా జిల్లా పంచాయతీ అధికారుల (డీపీవో)ను ఆదేశించారు. ఇందుకు అనుగుణంగా ఆదివారం అన్ని జిల్లాల్లో పంచాయతీ కార్యదర్శులు వార్డుల వారీగా ఓటర్ల జాబితాల పై కులాల వారీగా మార్కింగ్ మొదలుపెట్టారు. రెండురోజుల్లోగా ఈ ప్రక్రియ పూర్తికావొచ్చునని అధికారుల ద్వారా తెలిసింది. అయితే ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసేందుకు కనీసం వారం, పదిరోజులు పట్టొచ్చుననే అభిప్రాయంతోనూ కలెక్టర్లు ఉన్నట్టు తెలుస్తోంది.

**తొలుత ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు!**

రాజకీయ పార్టీల గుర్తులపై జరిపే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలే మొదట జరిగే అవకాశాలున్నట్టుగా తెలుస్తోంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశం చర్చనీయాంశమైనందున దాని ద్వారా ఈ ఎన్నికల్లో లబ్ధి పొందవచ్చునని అధికార కాంగ్రెస్ పార్టీ భావిస్తుండటమే ఇందుకు కారణం. ఇవి ముగిశాక కొన్ని రోజుల అంతరంతో అంటే 2, 3 వారాల్లో గ్రామపంచాయతీ ఎన్నికలు పూర్తిచేసేలా ఏర్పాట్లు చేస్తున్నట్టుగా చెబుతున్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను పెంచుతూ జీవో జారీ తదితర అంశాలపై 2,3 రోజుల్లోనే జరిగే సీఎం, మంత్రుల సమావేశంలో అధికారిక నిర్ణయం వెలువడవచ్చుననే ప్రచారం ప్రభుత్వ వర్గాల్లో జరుగుతోంది.

## సింగరేణి లాభాలకు ఎసరు.. కార్మికుల వాటాను మళ్లిస్తున్నారు

- సింగరేణి బోనస్‌పై రేవంత్ సర్కారును విమర్శించిన హరీశ్‌రావు
- మొత్తం లాభంపై కాకుండా వాటా తగ్గించి బోనస్ ఇస్తున్నారని ఆరోపణ
- శాతాలు పెంచి కార్మికులను మోసం చేస్తున్నారని ఫైర్



**హైదరాబాద్ సెప్టెంబర్ 22(సిద్దిపేట పవర్):**

సింగరేణి కార్మికులకు చెల్లించే బోనస్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం మోసపూరితంగా వ్యవహరిస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తీవ్రంగా విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటుతాయని, కానీ చేతలు గడప కూడా దాటవనే విషయం మరోసారి రుజువైందని ఆయన ఎద్దేవా చేశారు. దసరా పండుగ వేళ కార్మికులకు తీపి కబురు చెప్పాల్సింది పోయి, చేదు వార్తతో వారిని తీవ్ర నిరాశకు గురిచేశారని సోమవారం ఎక్స్ వేదికగా మండిపడ్డారు.

సంస్థకు వచ్చిన మొత్తం లాభం రూ. 6,394 కోట్లను కాకుండా, కేవలం రూ. 2,360 కోట్ల నుంచి మాత్రమే బోనస్ లెక్కించడం దారుణమని హరీశ్‌రావు ఆరోపించారు. పంచాల్సిన వాటాను తగ్గించి, శాతాలు పెంచి చూపడం ద్వారా కార్మికులను ప్రభుత్వం వంచిస్తోందని అన్నారు. గతేడాది కూడా ఇదే పద్ధతిలో 50% వాటాకు కోత విధించారని ఆయన గుర్తుచేశారు. కష్టపడి పనిచేసి సంస్థకు లాభాలు తెచ్చిపెట్టిన కార్మికుల ఆశలను కాంగ్రెస్ ప్రభుత్వం అడియాశలు చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.

తమ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎప్పుడూ నికర లాభం నుంచే కార్మికులకు వాటా ఇచ్చామని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మొత్తం లాభంలో మూడో వంతు పక్కనపెట్టి మిగిలిన దానిలో వాటా ఇవ్వడం దుర్మార్గమని హరీశ్‌రావు విమర్శించారు. గతేడాది భవిష్యత్ ప్రణాళికల కోసం కేటాయించిన రూ. 2,283 కోట్లు ఏమయ్యాయో తెలియదని, ఇప్పుడు మరో రూ. 4,034 కోట్ల సింగరేణి సొమ్ముకు ఎసరు పెట్టారని ఆరోపించారు. కార్మికుల హక్కుగా రావాల్సిన వాటాను ఎవరి జేబుల్లోకి మళ్లిస్తున్నారని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

వెంటనే ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకోవాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చెల్లించినట్లుగానే మొత్తం నికర లాభంపై 34 శాతం బోనస్‌గా ప్రకటించాలని కోరారు. తెలంగాణ ఉద్యమంలో, రాష్ట్ర ప్రగతిలో కీలక పాత్ర పోషించిన సింగరేణి కార్మికులకు అన్యాయం జరిగితే బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని, వారి తరఫున పెద్ద ఎత్తున పోరాటం చేస్తుందని ఆయన హెచ్చరించారు.

## సమస్యలు తీరకుంటే ఆ ఎన్నికలు బహిష్కరించండి

**హైదరాబాద్ సెప్టెంబర్ 22(సిద్దిపేట పవర్):**

ప్రభుత్వం మీ సమస్యలను పరిష్కరించని పక్షంలో స్థానిక సంస్థల ఎన్నికలను బహిష్కరించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రజలకు పిలుపునిచ్చారు. నల్గొండ, సూర్యాపేట జిల్లాలకు చెందిన ఆర్ఆర్ఆర్ బాధితులు సోమవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిసి తమ సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆర్ఆర్ఆర్ బాధితులంతా ఐక్యంగా ఉండాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలను బహిష్కరిస్తే మీ సమస్య ఢిల్లీ వరకు వెళుతుందని ఆయన అన్నారు. సమస్యలపై మాట్లాడటానికి తమకు అసెంబ్లీలో మైక్ ఇవ్వడం లేదని ఆరోపించారు. కత్తి వాళ్ల చేతిలో పెట్టి యుద్ధం బీఆర్ఎస్‌ను చేయమంటే ఎలా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతల భూముల్లో నుంచి రోడ్డు వెళ్లకుండా అలైన్‌మెంట్ మార్చడం కొత్తేమీ కాదని అన్నారు. గతంలో ఔటర్ రింగ్ రోడ్డు వేసినప్పుడు కూడా అష్టవంకర్లు తిప్పారని విమర్శించారుగతంలో ఓఆర్ఆర్‌కు భూసేకరణ సమయంలో భూమికి బదులు భూమిని ఇచ్చారని గుర్తు చేశారు. ట్రిపుల్ ఆర్ వల్ల భూమి కోల్పోతున్న రైతులకు భూమి కావాలంటే పోరాటం చేయవచ్చని కేటీఆర్ అన్నారు. అలైన్‌మెంట్ శాస్త్రీయంగా ఉండాలని ఉద్యమం చేద్దామని ఆయన అన్నారు.

# భూములు, ఆస్తుల ధరలు బూమ్!

- వచ్చే నెల నుంచే కొత్త విలువలు అమల్లోకి?
- ఆదాయం పెంపే లక్ష్యంగా రిజిస్ట్రేషన్ల శాఖ కసరత్తు
- ఖాళీ స్థలాల విలువలు 150 శాతం మేరకు పెరిగే చాన్స్
- అపార్ట్‌మెంట్లలోని ఫ్లాట్ల విలువలు కూడా 50 శాతం పెరుగుదల
- వ్యవసాయ భూముల కనీస విలువ ఎకరం రూ.3 లక్షలుగా ఖరారు
- విలువల సవరణ కోసం సబ్ రిజిస్ట్రార్లకు ప్రత్యేక ఫార్మాట్ పంపిన ప్రభుత్వం

**హైదరాబాద్ సెప్టెంబర్ 22(సిద్దిపేట పవర్):**

రాష్ట్రంలో భూముల విలువలు భారీగా పెరగనున్నాయి. ఆదాయం పెంచుకోవడమే లక్ష్యంగా స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ మరోమారు కసరత్తు చేపట్టింది. ఖాళీ స్థలాల విలువలు 150 శాతం వరకు, అపార్ట్‌మెంట్లలోని ఫ్లాట్‌ల విలువలు 50 శాతం మేర పెరిగే అవకాశం ఉంది. అలాగే వ్యవసాయ భూముల కనీస విలువ ఎకరం రూ.3 లక్షలకు పెరుగుతుందని సమాచారం. నివాస (రెసిడెన్షియల్), వాణిజ్య (కమర్షియల్) ప్రాతిపదికన వ్యవసాయ, వ్యవసాయేతర భూములు, ఆస్తుల విలువలను భారీగా సవరించే కసరత్తు ఇప్పటికే ప్రారంభమవగా, రాష్ట్ర వ్యాప్తంగా సబ్ రిజిస్ట్రార్లందరూ రెండు రోజులుగా ఇదే పనిలో నిమగ్నమయ్యారు.

ఆదాయ వనరుల పెంపు కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉప సంఘం ఇటీవల స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ పనితీరును సమీక్షించింది. ఆదాయ పెంపు ప్రతిపాదనలను 15 రోజుల్లో ప్రభుత్వానికి పంపాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలోనే మరోమారు భూముల విలువల సవరణ కసరత్తు జరుగుతోంది. నాలుగైదు రోజుల్లోనే కొత్త విలువల ప్రతిపాదనలు ప్రభుత్వానికి వెళ్తాయని, వచ్చే నెల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఒకేసారి ఈ విలువలు అమల్లోకి వస్తాయని స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ వర్గాలు చెపుతున్నాయి.

**ప్రత్యేక ఫార్మాట్ పంపిన ఉన్నతాధికారులు**

ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) లోపలి భాగంలో ఉన్న కోర్ అర్బన్ ఏరియాలోని 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలో విలువల సవరణ ప్రక్రియ ఇప్పటికే ఓ కొలిక్కి వచ్చింది. ఈ ప్రతిపాదనలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి. తాజాగా అర్బన్, సెమీ అర్బన్‌తో పాటు గ్రామీణ ప్రాంతాల్లోని విలువల సవరణ కోసం క్షేత్రస్థాయిలోని సబ్ రిజిస్ట్రార్లకు ఉన్నతాధికారులు ప్రత్యేక ఫార్మాట్లు పంపారు. ఈ ఫార్మాట్‌లో భూముల విలువలను సవరించేందుకు అనుసరించాల్సిన ప్రక్రియను వివరించారు.

**నేడో, రేపో సబ్ రిజిస్ట్రార్ల ప్రతిపాదనలు**

ఉప సంఘం సమీక్షా సమావేశం ముగిసిన మరుసటి రోజే రిజిస్ట్రేషన్ల శాఖ ఐజీ రాజీవ్‌గాంధీ హనుమంతు రాష్ట్ర కార్యాలయంలోని ఉన్నతాధికారులతో భేటీ అయ్యారు. మరుసటి రోజు రాష్ట్రంలోని అందరు సబ్ రిజిస్ట్రార్లతో ఆన్‌లైన్‌లో సమావేశమై భూముల విలువల సవరణకు సంబంధించిన మార్గదర్శకాలను వివరించారు. దీంతో సబ్ రిజిస్ట్రార్లంతా నేడో, రేపో తమ ప్రతిపాదనలను మార్కెట్ వాల్యూ రివిజన్ కమిటీలకు సమర్పించనున్నారు. ఈ కమిటీలు ఆ ప్రతిపాదనలు పరిశీలించి జిల్లా కలెక్టర్‌కు పంపనున్నాయి. వాటిని కలెక్టర్లు పరిశీలించి ప్రభుత్వానికి పంపనున్నారు. ప్రభుత్వం ఆమోదించిన అనంతరం కొత్త విలువలు అమల్లోకి రానున్నాయి.

**మహిళలకు స్టాంపు డ్యూటీ తగ్గింపు!**

ప్రస్తుతం స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు కలిపి రాష్ట్రంలో 7.5 శాతం వసూలు చేస్తున్నారు. పాశ్చాత్య దేశాల్లో భూముల ప్రభుత్వ విలువలను



పెంచినప్పుడు డ్యూటీలను తగ్గించడం ఆనవాయితీగా వస్తోంది. ఇదే పద్ధతిని రాష్ట్రంలోనూ అమలు చేయాలని, స్టాంపు డ్యూటీ 1 శాతం తగ్గించాలని ప్రభుత్వం యోచిస్తోంది. అయితే భూముల విలువల సవరణ ద్వారా రూ.2 వేల కోట్ల నుంచి రూ.2,500 వేల కోట్ల వరకు ప్రభుత్వానికి ఆదాయం పెరుగుతుండగా, స్టాంపు డ్యూటీ 1 శాతం తగ్గిస్తే రూ.1,000 కోట్ల వరకు ఆదాయం తగ్గే అవకాశం ఉండటంతో స్టాంపు డ్యూటీ తగ్గించాలా వద్దా అనే మీమాంస ప్రభుత్వ వర్గాల్లో కొనసాగుతోంది. అయితే మహిళల పేరిట రిజిస్ట్రేషన్లు జరిగితే స్టాంపు డ్యూటీ 1 శాతం తగ్గించే అంశాన్ని ప్రభుత్వం సీరియస్‌గా పరిశీలిస్తున్నట్టు తెలుస్తోంది.

**విలువల సవరణ ప్రాతిపదికలివే..**

వ్యవసాయ భూములు: 1) పూర్తిగా వ్యవసాయానికి మాత్రమే ఉపయోగపడేవి. 2) ఇండ్ల స్థలాలకు కూడా పనికి వచ్చేవి. 3) వ్యవసాయ భూములయినా, ఇండ్ల స్థలాలకు ఉపయోగపడేవి అయినా రాష్ట్ర, జాతీయ రహదారుల పక్కన ఉన్న భూములు.

వ్యవసాయేతర భూములు: 1) నివాసానికి ఉపయోగించే ఖాళీ స్థలాలు (రెసిడెన్షియల్). 2) రాష్ట్ర, జాతీయ రహదారులకు పక్కన ఉన్న స్థలాలు (కమర్షియల్). 3) అపార్ట్‌మెంట్లలోని ఫ్లాట్లకు కూడా రెసిడెన్షియల్, కమర్షియల్ వర్తింపజేస్తారు. ఖాళీ స్థలాలు, అపార్ట్‌మెంట్లకు సంబంధించి బహిరంగ మార్కెట్‌లో ఎంత విలువ ఉందో అందులో 33-50 శాతం వరకు పెంచే వెసులుబాటు కల్పించారు. ఉదాహరణకు ప్రస్తుత ప్రభుత్వ విలువ గజానికి రూ.22,500 ఉన్న చోట బహిరంగ మార్కెట్ విలువ రూ.80 వేల వరకు ఉంటే అందులో 50 శాతం అంటే రూ.40 వేలు పెంచుకోవచ్చు. అదే బహిరంగ మార్కెట్‌లో ఆ భూమి గజం రూ.1.50 లక్షల వరకు ఉంటే దాన్ని రూ.50 వేల వరకు పెంచవచ్చని సబ్ రిజిస్ట్రార్లకు పంపిన ప్రత్యేక ఫార్మాట్‌లో పేర్కొన్నారు. ఖాళీ స్థలాలకు సంబంధించి ప్రస్తుతం ఉన్న విలువలో కనీసం 60 శాతం నుంచి 150 శాతం వరకు పెరిగే అవకాశాలున్నాయన్నమాట.

## హైకోర్టు ఆదేశాలను బేఖాతరు

మొదటిపేజీ తరువాయి

మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.

గాజులరామారంలో నిన్న పేదల ఇళ్లను కూల్చివేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. "హైకోర్టుకు సెలవు ఉన్న రోజు చూసి మరీ పేదల ఇళ్లను కూల్చివేశారు. ఈ హైడ్రా బుల్డోజర్ కేవలం పేదల ఇళ్లపైకే వెళుతుంది తప్ప, ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకున్న పెద్దల జోలికి వెళ్లదు" అని కేటీఆర్ అన్నారు. ముఖ్యమంత్రి సోదరుడితో పాటు, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వివేక్ వెంకటస్వామి వంటి వారు ప్రభుత్వ భూముల్లో, చెరువు శిఖంలలో నిర్మాణాలు చేసినా వాటిని ఎందుకు కూల్చడం లేదని ఆయన ప్రశ్నించారు.



గాజులరామారంలో జరిగిన కూల్చివేతల్లో తమ పార్టీ కార్యకర్త సర్దార్ ఇంటిని కూడా పడగొట్టారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. కూల్చివేసిన ఆ ఇంటిని తిరిగి నిర్మించి ఇచ్చే పూర్తి బాధ్యత తాను స్వీకరిస్తున్నానంటూ ఆయన భరోసా ఇచ్చారు. "గాజులరామారంలో ఇళ్లు కూల్చారు, రేపు జూబ్లీహిల్స్‌లోని బోరబండ బస్తీకి కూడా రేవంత్ రెడ్డి హైడ్రాతో వస్తారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయడమంటే మన ఇళ్లను కూలగొట్టడానికి లైసెన్స్ ఇచ్చినట్లే" అని ఆయన వ్యాఖ్యానించారు. గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమీ లేదని, ఇక ఆ పార్టీ సినిమా అయిపోయిందని కేటీఆర్ విమర్శించారు.

## సింగరేణి కార్మికులకు లాభాల్లో వాటా..

మొదటిపేజీ తరువాయి

వాటాను రాష్ట్ర సర్కార్ ప్రకటించింది.

ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పాటులో సింగరేణి కార్మికుల పాత్ర కీలకం.. సింగరేణి కార్మికుల పోరాటం, కృషిని మా పార్టీ ఎప్పుడూ గుర్తు పెట్టుకుంటుంది.. రాష్ట్ర ఆదాయంలో కీలకంగా ఉన్న కార్మికులకు వాటా పంచుతున్నాం.. సింగరేణి మూత పడుతుంది అనుకున్నప్పుడు.. కాకా వెంకట స్వామి అడ్డుకున్నారు.. సింగరేణి బలోపేతానికి కృషి చేస్తున్నాం.. సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికులకు కూడా బోనస్ ఇస్తున్నాం.. దేశంలో ఎక్కడా కాంట్రాక్ట్ కార్మికులకు బోనస్ ఇవ్వడం లేదు.. కార్పొరేట్ కంపెనీలతో పోటీ పడాలని ఆయన సూచించారు. లాభాలలో కొంత పెట్టుబడులకు పెడుతున్నాం..కార్మికులతో మాట్లాడి.. విస్తరణ ఎలా ఉండాలనే దానిపై భట్టి విక్రమార్క చర్చిస్తారని పేర్కొన్నారు. గత పాలకులు టెండర్లలో పాల్గొనలేమని నిర్ణయం తీసుకుంది.. ఇది తప్పు, కార్మికులతో మాట్లాడి నచ్చచెప్పాం.. ప్రైవేట్ కంపెనీలకు ఇచ్చిన గనులను వెనక్కి తీసుకోవడానికి కూడా ఆలోచిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ వెల్లడించారు.





అయితే, ప్రైవేట్ సంస్థల ప్రాతినిధ్యం పెరిగితే, ఈ సంస్థ ఇబ్బందుల్లో పడుతుంది అని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. అందుకే మేం అలాంటి ఆలోచన చేయడం లేదు.. మేము కొంత పెంచాలి అనుకున్నాం.. శ్రీధర్ బాబు మా దగ్గరికి వచ్చి లేదు ఎక్కువ ఇవ్వాలని ధర్నా చేశారు.. అందుకే 34 శాతం బోనస్ ఇస్తున్నామన్నారు. ప్రపంచంతో పోటీ పడేలా సింగరేణి ముందుకు నడవాలి.. ఓపెన్ మార్కెట్ తో పోటీ పడుతుంది. ఆయాచిత లబ్ధి కోసం సింగరేణి చూడదు.. ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తామన్నారు. సింగరేణి కార్మిక సంఘాలతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటాం.. ఇప్పటికే, దసరా అడ్వాన్స్ 25 వేలు ఇప్పటికే ఇచ్చేశాం.. సింగరేణికి విద్యుత్ సంస్థలు, విద్యుత్ సంస్థలకు ప్రభుత్వం బకాయి ఉంది.. ఇది క్లిష్టమైన సమస్య, ఆదాయం పెరగకుండా.. ధరలు పెంచకుండా ఏం చేయాలని ఆలోచిస్తున్నాం.. కేంద్రం వయబుల్ గ్యాప్ ఇస్తామనింది.. ఇప్పటి వరకు ఇవ్వలేదు.. GST కౌన్సిల్ మీటింగ్ లో భట్టి నివేదిక ఇచ్చారు.. వచ్చే ఐదేళ్లకు వయాబుల్ గ్యాప్ పెంచాలని డిమాండ్ చేస్తున్నాం.. దీనిపై ప్రధాని మోడీ ఆలోచన చేయాలి.. కిషన్ రెడ్డి ప్రధాని దగ్గరికి వెళ్ళి రాష్ట్రానికి వయబుల్ నిధులు తెప్పించాలని రేవంత్ రెడ్డి కోరారు.

## అమెరికాతో దౌత్యంలో కేంద్రం విఫలం

- అమెరికా నిబంధనల వల్ల మన వాళ్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్న పొన్నం
- విదేశాల్లో ఉన్న 100 మంది భారతీయ సీఈఓలు దేశానికి సేవ చేయాలని పిలుపు
- తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని విదేశాల్లోని రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి




**హైదరాబాద్ సెప్టెంబర్ 22(సిద్దిపేట పవర్):**

అమెరికాతో దౌత్య సంబంధాలను సమర్థంగా నిర్వహించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా విమర్శించారు. ప్రస్తుత పరిస్థితుల్లో అమెరికాలోని కఠిన నిబంధనల వల్ల ఉన్నత చదువులు, ఉద్యోగాల కోసం వెళుతున్న మన దేశ విద్యార్థులు, యువత తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో పర్యటించిన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. మన దేశానికి చెందిన సుమారు 100 మంది ప్రముఖులు ఇతర దేశాల్లోని కంపెనీలకు సీఈఓలుగా పనిచేస్తున్నారని పొన్నం ప్రభాకర్ గుర్తుచేశారు. వారి తెలివితేటలు, సేవలు మన దేశ అభివృద్ధికి ఉపయోగపడాలని ఆయన ఆకాంక్షించారు. పరిశ్రమల స్థాపనకు ఇక్కడి ప్రభుత్వాలు రెడ్ కార్పెట్ పరుస్తున్నాయని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యంగా, విదేశాల్లో స్థిరపడిన తెలంగాణ వాసులు తిరిగి రాష్ట్రానికి వచ్చి పెట్టుబడులు పెట్టాలని, తద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పారిశ్రామిక, సాంకేతిక అభివృద్ధికి చేయూతనివ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

అంతకుముందు, మంత్రి పొన్నం ప్రభాకర్ తన కుటుంబ సభ్యులతో కలిసి హుస్నాబాద్‌లోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం, ఎల్లమ్మ చెరువు కట్ట వద్ద జరుగుతున్న సుందరీకరణ పనులతో పాటు, సద్దుల బతుకమ్మ ఏర్పాట్లను కూడా ఆయన పరిశీలించారు.

## 923 ఎకరాలను భూముల రక్షించాం

- ఇప్పటి వరకు 923 ఎకరాలను ఆక్రమణల నుంచి రక్షించామన్న కమిషనర్
- హైదరాబాద్ నగరంలో దాదాపు 60 చెరువులు కనుమరుగయ్యాయన్న కమిషనర్
- డీఆర్ఎఫ్ బృందాలను పెంచుతామన్న రంగనాథ్




**హైదరాబాద్ సెప్టెంబర్ 22(సిద్దిపేట పవర్):**

హైడ్రా ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు రూ. 50 వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూములను పరిరక్షించామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పేర్కొన్నారు. ఇప్పటి వరకు మొత్తం 923 ఎకరాలను ఆక్రమణల నుంచి విడిపించామని ఆయన తెలిపారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, హైదరాబాద్ నగరంలో దాదాపు 60 చెరువులు కనుమరుగయ్యాయని అన్నారు. ఆరు చెరువులకు పూర్తిస్థాయిలో పునరుజ్జీవం కల్పించామని వెల్లడించారు.

గాజులరామారంలో కొందరు రౌడీషీటర్లు ప్రభుత్వ భూమిని ఆక్రమించారని ఆయన తెలిపారు. ఆదివారం అక్కడ ఉన్న ఆక్రమణలను తొలగించామని వెల్లడించారు. నకిలీ పట్టాలు సృష్టించి నిర్మాణాలు చేపట్టారని తెలిపారు. ప్రభుత్వ భూమిలోని 260 నిర్మాణాలను తొలగించామని ఆయన అన్నారు. ప్రస్తుతం 51 డీఆర్ఎఫ్ బృందాలు ఉన్నాయని, త్వరలోనే వాటి సంఖ్యను 72కు పెంచుతామని అన్నారు.

నగరంలో 150 మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్‌లు ఉన్నాయని తెలిపారు. నాలాల వద్ద ఆక్రమణలు గుర్తించి తొలగిస్తున్నట్లు హైడ్రా కమిషనర్ తెలిపారు. వాటిలో పూడికతీత పనులను ముమ్మరం చేశామని అన్నారు. అధిక కాలుష్యం కారణంగా నగరాల్లోనే ఎక్కువగా వర్షాలు కురుస్తున్నాయని రంగనాథ్ తెలిపారు. భవిష్యత్తు అంతా యువతదే కాబట్టి, జెన్ జెడ్ తరం పార్కులు, చెరువుల గురించి ఆలోచించాలని సూచించారు.

# యుద్ధం అక్కర్లేదు... పీవోకే మనదే



- మొరాకో పర్యటనలో భారతీయ సమాజాన్ని ఉద్దేశించి రాజ్ నాథ్ ప్రసంగం
- పీవోకే ప్రజలు మేం కూడా భారతీయులమే అంటున్నారని వెల్లడి
- పీవోకే తనంత తానే భారత్ లో విలీనం అవుతుందని వ్యాఖ్యలు

**మొరాకో, సెప్టెంబర్ 22(సిద్దిపేట పవర్):**

పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)ను స్వాధీనం చేసుకునేందుకు యుద్ధం చేయాల్సిన అవసరం లేదని, అది తనంతట తానుగానే భారత్‌లో విలీనం అవుతుందని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ధీమా వ్యక్తం చేశారు. పీవోకేలో పరిస్థితులు మారుతున్నాయని, అక్కడి ప్రజలే పాకిస్థాన్ పాలన నుంచి విముక్తి కోరుకుంటున్నారని ఆయన స్పష్టం చేశారు. మొరాకో పర్యటనలో ఉన్న ఆయన, అక్కడి భారతీయ సమాజాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.

పీవోకేలో ప్రజలు పాకిస్థాన్ పాలనపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, స్వేచ్ఛ కోసం ఉద్యమిస్తున్నారని ఆయన తెలిపారు. "పీవోకేలో డిమాండ్లు ఇప్పటికే మొదలయ్యాయి. మీరు నినాదాలు వినే ఉంటారు. 'నేను కూడా భారతీయుడినే' (మెయిన్ భీ భారత్ హూన్) అంటూ అక్కడ నినాదాలు మిన్నంటుతున్నాయి. కాబట్టి మనం బలప్రయోగం చేయాల్సిన అవసరం రాదు" అని రాజ్‌నాథ్ వివరించారు. ఐదేళ్ల క్రితం కశ్మీర్ లోయలో సైనికులతో మాట్లాడినప్పుడు కూడా ఇదే విషయాన్ని తాను చెప్పానని ఆయన గుర్తుచేశారు.

పీవోకేను తిరిగి చేజిక్కించుకునే అవకాశాన్ని కేంద్ర ప్రభుత్వం 'ఆపరేషన్ సిందూర్' సమయంలో చేజార్చుకుందంటూ విపక్షాలు విమర్శలు చేస్తున్న తరుణంలో రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. మే 7న జరిగిన ఆ ఆపరేషన్‌లో భారత్‌కు పైచేయి ఉన్నప్పటికీ, కేవలం కాల్పుల విరమణ ఒప్పందంతో సరిపెట్టుకుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి.

ఇదే ప్రసంగంలో, ఇతర దేశాల చర్యలపై భారత్ సంయమనంతో వ్యవహరిస్తుందని రాజ్‌నాథ్ పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత ఎగుమతులపై 50% సుంకాలు విధించినా, రష్యా నుంచి చమురు కొనుగోలు చేసినందుకు 25% జరిమానా విధించినా తాము వెంటనే స్పందించలేదని అన్నారు. "విశాల హృదయం ఉన్నవారు ప్రతీ దానికి వెంటనే స్పందించరు" అంటూ ఆయన భారత దౌత్య వైఖరిని పరోక్షంగా సమర్థించుకున్నారు.

# ఎలాంటి సాయం కావాలన్నా ప్రభుత్వం సిద్ధం

- మాజీ డీఎస్పీ నళిని ఇష్యూ పై స్పందించిన సీఎం రేవంత్

**హైదరాబాద్ సెప్టెంబర్ 22(సిద్దిపేట పవర్):**

మాజీ డీఎస్పీ నళిని తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లు సోషల్ మీడియా ద్వారా వెల్లడించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నళిని ఇష్యూ పై స్పందించారు. యాదాద్రిభువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావును నళిని ఇంటికి పంపించారు. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ డీఎస్పీని కలిశారు యాదాద్రిభువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు. నళినిని కలెక్టర్ కలిసి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సాయం కావాలన్నా..ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్టు కలెక్టర్ ఆమెకు వివరించారు. సర్వీసు ఇష్యూలు ఏం ఉన్నా నిబంధనల మేరకు త్వరలోనే పరిష్కరిస్తామన్న సీఎం సందేశాన్ని నళినికి తెలియజేశారు కలెక్టర్ హనుమంతరావు.

కాగా నిన్న సోషల్ మీడియా పోస్టులో నళిని ఇలా రాసుకొచ్చారు.. ఒక అధికారిణిగా, ఉద్యమకారిణిగా, రాజకీయవేత్తగా, ఆయుర్వేద ఆరోగ్య సేవిక గా, ఆధ్యాత్మిక వేత్తగా సాగిన నా జీవితం ముగియబోతోంది. నాఆరోగ్య పరిస్థితి నెల రోజులుగా సీరియస్ గా ఉంది. ప్రస్తుతం క్రిటికల్ పొజిషన్ లో ఉన్నాను. మూడు(3) రోజుల నుండి నిద్ర లేదు. రాత్రంతా మహా మృత్యుంజయ మంత్రాన్ని జపిస్తూ గడుపుతున్నాను. ఎనిమిది (8)ఏండ్ల క్రితం సోకిన Ruematoid arthritis అనే విలక్షణ కీళ్ల జబ్బు(= Blood cancer+ Bone Cancer) గత రెండు నెలలుగా టైపాయిడ్ , డెంగ్యూ, చికెన్ గున్యా వైరస్ల వల్ల తీవ్ర స్థాయికి చేరింది. కనకణం పేలిపోతున్నట్లు, ఏ కీలుకా కీలు విరిచేసినట్లు నొప్పి. తట్టుకోలేక పోతున్నాను అంటూ తన బాధను వెల్లడించింది.



# జిపికి నిధులు లేవు,జిపి కార్మికులకు జీతాలు లేవు

- పండుగ పూట సపాయి కార్మికులు పస్తులేనా
- వెంటనే పెండింగ్లో ఉన్న మూడు నెలల జీతాలు విడుదల చేయాలి
- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పోసాన్ పల్లి రాజు



**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి :** గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు మూడు నెలలుగా జీతాలు ఇవ్వకుండా వాళ్ళ కుటుంబాలు ఎలా గడుస్తాయని. వెంటనే మూడు నెలలుగా పెండింగ్ ఉన్న జీతాలను విడుదల చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పోసాన్ పల్లి రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారం రోజుల్లో బతుకమ్మ దసరా పండుగ పెట్టుకొని గ్రామ పంచాయతీలకు నిధులు ఇవ్వకుంటే పండుగ ఏర్పాట్లు గ్రామపంచాయతీ కార్యదర్శులు ఎలా చేస్తారని ప్రశ్నించారు. బతుకమ్మలు ఆడుతున్న సందర్భంలో చెరువుల వద్ద లైట్లు బతుకమ్మ వేసే ఏర్పాట్లకు సంబంధించిన డబ్బులు ఎవరు ఇస్తారని ప్రశ్నించారు తెలంగాణలో ప్రజల ఆత్మ గౌరవ పండుగ అయిన బతుకమ్మ పండుగకు ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయించి ఏర్పాటు చేయాల్సింది. పోయి ఇప్పటివరకు గ్రామపంచాయతీలో ఒక రూపాయి కూడా పంపలేదని అన్నారు నిన్నటి నుండి గ్రామాల్లో బతుకమ్మ పండుగ ప్రారంభమయ్యాయి.కానీ చెరువుల దగ్గర కనీస ఏర్పాట్లు కూడా నిధులు లేక ఎక్కడ చేయలేకపోయారు. ఈ వర్షాకాలంలో విష జ్వరాలు ఇచ్చినప్పటికీ గ్రామపంచాయతీ కార్మికులు పనులు చేశారు. పండుగ సందర్భంగా వాళ్లకు బట్టలు లేవు జీతాలు లేవు పండుగను కార్మికులు ఎలా జరుపుకుంటారని ప్రశ్నించారు. ప్రభుత్వం గ్రామ పంచాయతీల కనీస అవసరాలు తీర్చకుండా డబ్బులు కేటాయించకుండా ముద్దు నిద్రపోతుందని విమర్శించారు వెంటనే ప్రభుత్వం గ్రామపంచాయతీలకు బతుకమ్మ ఏర్పాట్లకు నిధులు కేటాయించాలి అదేవిధంగా గ్రామపంచాయతీ కార్మికులకు మూడు నెలల పెండింగ్లో ఉన్న జీతాలను వెంటనే విడుదల చేయాలని ఎమ్మార్పీఎస్ డిమాండ్ చేస్తున్నామని అన్నారు లేని పక్షంలో జిపి కార్మికులకు అండగా ఎమ్మార్పీఎస్ పోరాటం చేస్తుందని హెచ్చరించారు.

# ట్రంప్ హెచ్-1బీ వీసా దెబ్బ

- ట్రంప్ హెచ్-1బీ వీసా నిర్ణయంతో తీవ్ర గందరగోళం
- టేకాఫ్‌కు ముందు ఎమిరేట్స్ విమానం దిగేసిన భారతీయులు
- మూడు గంటల పాటు ఆలస్యమైన విమాన ప్రయాణం


**శాన్‌ఫ్రాన్సిస్కో సెప్టెంబర్ 22(సిద్దిపేట పవర్):**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్ 1బీ వీసాలపై తీసుకున్న ఆకస్మిక నిర్ణయం తీవ్ర గందరగోళానికి దారితీసింది. కొత్తగా దరఖాస్తు చేసుకునే వారికి లక్ష డాలర్ల ఫీజు విధిస్తున్నట్లు ప్రకటించడంతో భయాందోళనలకు గురైన పలువురు భారతీయ ప్రయాణికులు, టేకాఫ్‌కు సిద్ధంగా ఉన్న విమానం నుంచి కిందకు దిగిపోయారు. ఈ అనూహ్య పరిణామంతో శాన్‌ఫ్రాన్సిస్కో అంతర్జాతీయ విమానాశ్రయంలో తీవ్ర కలకలం రేగింది.

వివరాల్లోకి వెళితే, శాన్‌ఫ్రాన్సిస్కో నుంచి భారత్‌కు బయలుదేరాల్సిన ఎమిరేట్స్ విమానంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ట్రంప్ ప్రకటన వెలువడిన వెంటనే, అమెరికాను విడిచి వెళితే తిరిగి రాలేమేమోనన్న ఆందోళనతో ప్రయాణికులు విమానం దిగేందుకు సిద్ధమయ్యారు. దీంతో విమానంలో గందరగోళ వాతావరణం నెలకొంది. ప్రయాణికులు తమ ఫోన్లలో వార్తలు చూస్తూ, ఏం చేయాలో తెలియక ఆందోళన చెందారు. పరిస్థితిని గమనించిన విమాన కెప్టెన్, ప్రయాణం రద్దు చేసుకోవాలనుకునే వారు విమానం నుంచి దిగిపోవచ్చని ప్రకటించారు. ఈ ఘటన కారణంగా విమానం సుమారు మూడు గంటలు ఆలస్యంగా బయలుదేరింది.

ఈ పరిణామాలపై ఓ ప్రయాణికుడు సోషల్ మీడియాలో వీడియోలను పంచుకున్నారు. "ఇది పూర్తి గందరగోళం. ట్రంప్ నిర్ణయంతో భారతీయ ప్రయాణికుల్లో భయం నెలకొంది. చాలా మంది విమానం దిగిపోవడానికే మొగ్గు చూపారు" అని ఆయన ఆ పోస్టులో పేర్కొన్నారు.

మరోవైపు, ట్రంప్ నిర్ణయంతో అప్రమత్తమైన మెటా, మైక్రోసాఫ్ట్ వంటి దిగ్గజ టెక్ కంపెనీలు తమ ఉద్యోగులకు కీలక సూచనలు జారీ చేశాయి. ప్రస్తుతం అమెరికాలో ఉన్న హెచ్ 1బీ వీసా హోల్డర్లు కనీసం రెండు వారాల పాటు దేశం విడిచి వెళ్లవద్దని కోరాయి. అలాగే, విదేశాల్లో ఉన్న తమ ఉద్యోగులు 24 గంటల్లోగా తిరిగి అమెరికాకు రావాలని సూచించాయి.



ఈ గందరగోళంపై వైట్‌హౌస్ స్పష్టత ఇచ్చింది. లక్ష డాలర్ల ఫీజు అనేది కొత్తగా హెచ్ 1బీ వీసా కోసం దరఖాస్తు చేసుకునే వారికి మాత్రమే వర్తిస్తుందని, అది కూడా ఒక్కసారి చెల్లించే ఫీజు అని ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లెవిట్ తెలిపారు. ప్రస్తుత వీసా హోల్డర్లకు, పునరుద్ధరణలకు ఈ నిబంధన వర్తించదని ఆమె స్పష్టం చేశారు. అమెరికన్ కార్మికులకు బదులుగా తక్కువ నైపుణ్యం ఉన్న విదేశీయులను నియమించడాన్ని అరికట్టేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ట్రంప్ యంత్రాంగం తెలిపింది.




# రాజక్క పేటలో గర్భిణీలకు పోషకాహారం పై అవగాహన కార్యక్రమం

**దుబ్బాక సిద్దిపేట పవర్ సెప్టెంబర్ 22 ప్రతినిధి**

సిద్దిపేట జిల్లాదుబ్బాక మండలంలోని రాజక్క పేట గ్రామంలోప్రాజెక్ట్ సెక్టార్ రాజక్క పేట గ్రామంలో పోషణ మాసం షెడ్యూల్ బాగంగా ప్రీస్కూల్ పిల్లల పేరెంట్స్ కి ఈ సిసిఈపైన అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. తల్లులకు పోషకాహారం పై అవగాహన ,గర్భవతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు,పిల్లలతో కథలు ఫ్లాష్ కార్డ్ ఉపయోగించడం,బొమ్మల ప్రదర్శన,తల్లి తండ్రులతో చిన్న చిన్న అభ్యాసాలు చేయించడం ,ఆటపాటల ద్వారా పిల్లలకు ఎలా నేర్పిస్తున్నారు అనే విషయాన్ని తల్లితండ్రులతో పంచుకోవడం ,చివరగా ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ స్వరూప అంగన్వాడి టీచర్ సత్యవతి ,చైతన్య, సీ.ఏ,తల్లులు కిషోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో నేటి నుంచి దసరా నవరాత్రులు



**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ సెప్టెంబర్ 22 ప్రతినిధి** ప్రకృతిని పూజించే పండుగ ఏదైనా ఉంది అంటే అది మన తెలంగాణ రాష్ట్రంలో తీరక్క పూలతో బతుకమ్మను పేర్చి ఒక్కొక్క రోజు ఒక్కొక్క పేరుతో బతుకమ్మను ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా మన తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ పండుగను భక్తిశ్రద్ధలతో ఆనందంగా జరుపుకుంటారని ధర్మారం మహేష్ అన్నారు. మిరుదొడ్డి పట్టణ పరిసర ప్రాంత ప్రజలకు దేవి శరన్నవరాత్రి ఉత్సవ శుభాకాంక్షలు జై భీమ్ యూత్ కమిటీ సభ్యులు తెలపడం జరిగింది. జై భీమ్ యూత్ వారి ఆధ్వర్యంలో దసరా నవరాత్రుల ఉత్సవాలు ఈరోజు నుండి ప్రారంభమవుతాయని ధర్మారం మహేష్ తెలపడం జరిగింది. దుర్గ భవాని ప్రతిష్టించడం జరుగుతుంది గ్రామ పెద్దలు భక్తులు అధికారులు అనాధికారులు అధిక సంఖ్యలో పాల్గొని మొదటి రోజు పూజా కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా మిరుదొడ్డి గ్రామ ప్రజలకు జై భీమ్ యూత్ కార్యనిర్వాహన అధికారి గా బాధ్యతలు స్వీకరించిన ధర్మారం మహేష్ గారు దేవీ శరన్నవరాత్రి శుభాకాంక్షలు తెలిపారు.మిరుదొడ్డి గ్రామ ప్రజలపై ఎల్లప్పుడూ అమ్మ వారి కరుణాకటాక్షాలు ఉండాలని ప్రతి ఒక్కరూ దుర్గ భవాని ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని దుర్గామాత ఆశీస్సులు పొందాలని ధర్మారం మహేష్‌గారు తెలపడం జరిగింది. అదేవిధంగా దేవి శరనవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజు అమ్మవారి అలంకరణ పూజ కార్యక్రమాలు ఉంటాయి కావున భక్తులు ప్రతి ఉత్సవ కార్యక్రమంలో భాగస్వాములైన వారికి బహుమతుల కార్యక్రమాలు కూడా చేపట్టడం జరుగుతుందని ధర్మారం మహేష్ తెలపడం జరిగింది. దేవి శరన్నవరాత్రి ఉత్సవాలతో పాటు దసరా బతుకమ్మ ఉత్సవాలను కూడా ప్రజలు సంతోషంగా జరుపుకోవాలని ఈ సందర్భంగా మిరుదొడ్డి పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలకు శుభాకాంక్షలు తెలుపడం జరిగింది.

# మొదలైన దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు

- ఉల్లెంగల సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆకునూరు లో మొదలైన ఉత్సవాలు


**చేర్యాల, సెప్టెంబర్ 22 (సిద్దిపేట పవర్)** ఉల్లెంగల సేవా ట్రస్ట్ చైర్మన్ ఉల్లెంగల పద్మ ఏకానందం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఆకునూరు లోని భవానీ రుద్రేశ్వర ఆలయంలో అంగరంగ వైభవంగా మొదలయ్యాయి..ఈ సందర్భంగా ఏకానందం మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా ఆ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నామని, ఈరోజు అమ్మవారు బాలత్రిపురసుందరిగా దర్శన మిచ్చారు అని తెలిపారు..ఆ అమ్మవారి దయతో మా గ్రామ ప్రజలు అందరూ సంతోషంగా ఉండాలి అని కోరుకుంటున్నాను అని తెలిపారు..భక్తులు, ప్రజలు అమ్మవారి సేవలో పాలుపంచుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు..



# గాంధీ మెడికల్ కాలేజీలో వరదనీటి కష్టాలు

- సెల్లార్ లో నిలిచిపోయిన డ్రైనేజీ, వర్షపు నీరు
- రంగంలోకి హైడ్రా సిబ్బంది
- ఆందోళనలో వైద్య విద్యార్థులు, సిబ్బంది

**సికింద్రాబాద్, సెప్టెంబర్ 22 ( సిద్దిపేట పవర్ ):** సికింద్రాబాద్ గాంధీ మెడికల్ కాలేజీలో డ్రైనేజీతో పాటు వర్షపు నీరు బెడద పెరిగిపోయింది. కాలేజీ భవనంలో కాలం చెల్లిన డ్రైనేజీ కారణంగా కాలేజీ భవనంలోని డ్రైనేజీ నీరు బయటకు పోలేక సెల్లార్ లోనే జామ్ అవుతోంది. కాలేజీ సెల్లార్ లోని డ్రైనేజీ పైపుల ఎత్తు కన్నా పద్మారావునగర్ వైపు కు వెళ్ళే డ్రైనేజీ పైప్ లైన్ లు ఎత్తు ఎక్కువగా ఉండటంతో డ్రైనేజీ నీరు బయటకు సక్రమంగా వెళ్ళడం లేదని సిబ్బంది వాపోతున్నారు. కాగా ఇటీవల వరసగా కురిసిన వర్షాలతో మెడికల్ కాలేజీ బిల్డింగ్ పైన కురిసిన వర్షపు నీరంతా సెల్లార్ లోకి వెళ్ళడంతో సెల్లార్ నీట మునిగింది. లిఫ్టుల కింది భాగంలోకి కూడ నీరు వెళ్ళడంతో వెంటనే లిఫ్టులను మూసివేశారు. అలాగే సెల్లార్ లోకి ఎవరు వెళ్ళకుండా దారిని తాత్కలికంగా మూసివేశారు. దాంతో వాహనాల పార్కింగ్ ఇబ్బందిగా మారింది. సెల్లార్ లో నిలిచిన నీటి ద్వారా దురదృష్టవశాత్తు కరెంట్ సరఫరా జరిగితే పెద్ద ప్రమాదం సంభవిస్తుందని సిబ్బంది, వైద్య విద్యార్థులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. సెల్లార్ లోని నీటిని బయటకు పంపింగ్ చేసేందుకు హైడ్రా సిబ్బంది కాలేజీకి చేరుకొని పనులు నిర్వహించారు. ఈ విషయమై మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డా.ఇందిరాను ప్రశ్నించగా, ఇప్పటికే తాము కాలేజీ లోని డ్రైనేజీ సమస్య గురించి ప్రభుత్వానికి మూడు సార్లు ప్రతిపాదనలు పంపామని తెలిపారు. ప్రభుత్వం నిధులు మంజూరీ చేస్తే, టీజీఎంఎస్ఐడీసీ సంస్థ టెండర్లు పిలిచి కొత్తగా పైప్ లైన్ పనులు చేయాల్సి ఉంటుందన్నారు. ప్రభుత్వం ఇప్పటికైన గాంధీ మెడికల్ కాలేజీ డ్రైనేజీ వ్యవస్థపై దృష్టి సారించి, నిధులు మంజూరీ చేసి, కొత్తగా డ్రైనేజీ పనులను ప్రారంభించాలని వైద్య విద్యార్థులు, సిబ్బంది కోరుతున్నారు.



# సెక్యులరిజం అంటే ఇదేనా?

- హిందువుల పండుగలకు వడ్డింపులు... ముస్లింలకు కానుకలా?
- బిజెపి నాయకురాలు ఎం. రాజేశ్వరి.



**సికింద్రాబాద్, సెప్టెంబర్ 22 (సిద్దిపేట పవర్):** దసరా పండుగకి ప్రత్యేక బస్సుల పేరిట బస్సు చార్జీలపై 50 శాతం వడ్డించడం సరికాదని ముస్లింలకు హజ్ యాత్రకు క్రైస్తవులకు బేతల్హేమ్ కు రాయితీలు ఇచ్చి హిందువుల పండగలకు ప్రత్యేకం పేరిట దోచుకోవడం మానుకోవాలని, అన్ని మతాలను సమానంగా చూడడం అంటే ఇదేనా అని రాష్ట్ర ప్రభుత్వాన్ని బిజెపి ఓబీసీ మోర్చా రజక సెల్ రాష్ట్ర కన్వీనర్ మల్లేశ్వరపు రాజేశ్వరి ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో హిందూ మహిళలు కోటి 30 లక్షల మంది ఉండగ కేవలం 65 లక్షల మంది డ్వాక్రా మహిళలకు మాత్రమే రెండేసి చీరల చొప్పున పంచుతామని ఆర్భాటాలు పలకడం సరికాదని 2023లో ఎన్నికల కోడ్ కు ముందు నిలిపివేసిన బతుకమ్మ చీరలను ఇప్పటివరకు పంపిణీ చేయలేదని ముస్లింలకు రంజాన్ కు క్రైస్తవులకు కిట్లు పంచారని మరి హిందూ మహిళలు ఏం పాపం చేశారని బతుకమ్మ చీరల పంపిణీని నిలిపివేశారని అన్నారు.ఒకవేళ హిందూ మహిళలపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే చీరలు మూడేసి చొప్పున పంచి పెట్టాలని డిమాండ్ చేశారు. అంతేకాక ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన స్కీం కింద ఒంటరి మహిళకు 50,000 రేవంతన్నాక సహారా మిస్కిన్ కేలియే కింద ఒక్కొక్కరికి లక్ష రూపాయలు గ్రాంటు మరియు మోపెడును ఇస్తామని ప్రకటించడం సిగ్గుచేటని హిందూ మహిళలకు ఇవ్వడానికి అభ్యంతరం ఏమిటని హిందూ మహిళలు మహిళలు కారా అని నిలదీశారు. 2023 ఎన్నికల కంటే ముందు తెలంగాణ మహిళలకు 500 కే సిలిండర్ తులం బంగారం ప్రతి మహిళకు 2500 నగదు 4 వేలు ఆసరా పింఛన్లు మహిళలకు స్కూటీలు పంపిణీ రైతు భరోసా 15000 రెండు లక్షల రుణమాఫీ అంబెడ్కర్ అభయహస్తం కింద దళితులకు 12 లక్షలు రాజీవ్ యువ వికాసం లాంటి పథకాలు అమలు చేస్తామని చేయలేదని అవన్నీ పూర్తయ్యాకనే కొత్త పథకాలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. త్వరలో రానున్న మునిసిపల్,స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని వరాల జల్లులు కురిపిస్తున్నారని ఇలాంటి మోసపూరిత ప్రకటనల ద్వారా పథకాల ద్వారా తెలంగాణ ప్రజలు మరోసారి మోసపోవద్దని కోరారు..

# పేద కుటుంబం నికి అన్ని విధాలుగా నేను ఉన్న అని చెప్పిన కమాటం నరేష్

**దుబ్బాక సిద్దిపేట పవర్ సెప్టెంబర్ 21ప్రతి నిది** మిరూదొడ్డి పెద్ద చెప్యాల గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన నిరుపేద కుటుంబానికి చెందిన నక్క శంకర్ చనిపోవడం చాలా బాధాకరం అని కమాటం నరేష్ అన్నారు పేద కుటుంబాలకు అండగా ఉంటానని భరోసా ఇచ్చాడు కుటుంబానికి బియ్యం 50 kg 10000 ఆర్థిక సహాయం అందించి అండగా నిలబడిన కంఠం నరేష్ వీరితో పాటు గ్రామస్తులు మాజీ ఎంపీపీ గజ్జల సాయిలు యెహోశివ రాజేందర్ బిక్షపతి రాజనర్సు మల్లేశం కిష్టయ్య దుర్గం శ్రీను నాగరాజు గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు





## నెక్లెస్ ఫెస్టివల్ మలబార్ గోల్డ్ & డైమండ్స్

- **సిద్దిపేట 22 సెప్టెంబర్ నుండి 01 అక్టోబర్ వరకు, 2025**

**సిద్దిపేట పవర్:**సిద్దిపేట: మలబార్ గోల్డ్ & డైమండ్స్ సిద్దిపేట షోరూంలో నెక్లెస్ మేళ ప్రారంభించారు. ఈ ప్రదర్శనలో భాగంగా ప్రత్యేకమైన నెక్లెస్ లను ప్రదర్శిస్తుంది. ఈ ఆభరణాల అద్వితీయమైన కళానైపుణ్యతతో అంతులేని హుందాతనంతో కూడినవి నగిషీ చెక్కిన తయారు చేసిన వారి అనుభవం ఇంకా కళాత్మకతకి నిదర్శనంగ నిలుస్తోంది. మలబార్ గోల్డ్ & డైమండ్స్, సిద్దిపేట లో నెక్లెస్ ఫెస్టివల్, 22 సెప్టెంబర్ నుండి 01 అక్టోబర్ 2025, వరకు జరుపుకుంటుంది. ఈ నెక్లెస్ మేళాని ముఖ్య అతిథులు_ శ్రేయోభిలాషులు మరియు మలబార్ గోల్డ్ & డైమండ్స్ ప్రతినిధులవినియోగదారులు సమక్షంలో ప్రారంభించారు. ఈ ప్రదర్శనలో ప్రత్యేక ఆకర్షణలుగా 22 క్యారెట్ల పాత బంగారు నగల మార్పిడి పై 0% తగ్గింపు. ఈ పరిమిత కాలపు ఆభరణాల ప్రదర్శనలో అద్భుతమైన బంగారు రత్నాలు మరియు వజ్రాలతో కూడిన నెక్లెస్ ఆభరణాల విస్తృత శ్రేణిలో లభిస్తాయి.మలబార్ గోల్డ్ & డైమండ్స్ నిబద్ధతలో భాగంగా, తమ వినియోగదారులకు 11 న్యాయమైన వాగ్దానాలను అందిస్తుంది. ఖచ్చితమైన తయారీ ధర, రాళ్ల బరువు, నికర బరువు మరియు ఆభరణాల రాళ్ల విలువతో కూడిన పారదర్శక ధరల పట్టి, ఆభరణాలకు జీవితకాల ఉచిత నిర్వహణ, పాత బంగారు ఆభరణాలను తిరిగి విక్రయించేటప్పుడు బంగారానికి 100 శాతం విలువ మరియు బంగారం మార్పిడిపై శూన్య తగ్గింపు, నూరు శాతం బి.ఐ.ఎస్ హాల్ మార్కుతో ధృవీకరించబడిన స్వచ్ఛమైన HUID బంగారం, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా 28పాయింట్ల నాణ్యత పరీక్షలు నిర్వహించిన ఐజిఐ మరియు జిఐఎ ధృవీకరించిన వజ్రాభరణాలు, బైబ్యాక్ గ్యారెంటీ, నాణ్యతను తనిఖీ చేయడానికి క్యారెట్ ఎనలైజర్, జీవితకాల నిర్వహణ మరియు బాధ్యతాయుతమైన మూలాల నుండి బంగారం సేకరణ వంటి వాగ్దానాలను అందిస్తుంది.

**మలబార్ గోల్డ్ & డైమండ్స్ గురించి:**

విభిన్న వ్యాపార సమ్మేళనాలతో స్థాపించబడిన ప్రముఖ భారతీయ వ్యాపార సంస్థ మలబార్ గ్రూపు యొక్క ఫ్లాగ్షిప్ కంపెనీ మలబార్ గోల్డ్ & డైమండ్స్. భారతదేశంలోని కేరళ రాష్ట్రంలో 1993 సంవత్సరంలో స్థాపించబడిన మలబార్ గోల్డ్ & డైమండ్స్, నేడు 400కి పైగా షోరూములు, 14 హోల్సేల్ యూనిట్లు, కార్యాలయాలు, డిజైన్ కేంద్రాలు మరియు ఫ్యాక్టరీలతో భారతదేశం, ఆస్ట్రేలియా, కెనడా, యూకే, యూఎస్ఏ, మిడిల్ ఈస్ట్ మరియు ఫార్ ఈస్ట్ వంటి 13 దేశాల్లో బలమైన రిటైల్ నెట్వర్క్ కలిగి ఉన్నది. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా అతిపెద్ద జ్యువెలరీ రిటైలర్లలో 6వ స్థానంలో నిలిచింది మరియు డెలాయిట్ యొక్క గ్లోబల్ పవర్స్ ఆఫ్ లగ్జరీ గూడ్స్ 2023 ర్యాంకింగ్లో 19వ స్థానం కైవసం చేసుకుంది.





# ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ రైతాంగానికి ఒక వరం

- **ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ రైతాంగానికి ఒక వరం**
- **ఈ ఫ్యాక్టరీ ఒక పరిశ్రమ మాత్రమే కాదు వేలాది రైతులు జీవితాన్ని గుణాత్మక మార్పును తీసుకువచ్చే భావోద్వేగం.**
- **సిద్దిపేటలో పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ రైతుల జీవితాల్లో నూతన అధ్యాయం.**
- **ఈ ఫ్యాక్టరీ రావడానికి కష్టపడింది చెమట చిందించింది బిఆర్ఎస్ పార్టీ.**

**నంగునూరు, సెప్టెంబర్ 22(సిద్దిపేట పవర్)** సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట్ట గ్రామంలో నూతనంగా నిర్మించిన పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ ట్రయల్ రన్ విజయవంతం సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు ఎమ్మెల్యేలు కొత్త ప్రభాకర్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీలు యాదవ రెడ్డి, దేశపతి శ్రీనివాస్, సందర్శించారు హరీష్ రావు మాట్లాడుతూ ఈ ఫ్యాక్టరీ ఒక పరిశ్రమ మాత్రమే కాదు, వేలాది రైతుల జీవితాల్లో గుణాత్మక మార్పును తీసుకువచ్చే భావోద్వేగం అని కాళేశ్వరం పాలమూరు రంగారెడ్డి, సీతారామ, దిండి వంటి ప్రాజెక్టుల వల్ల భూగర్భ జలాలు పెరిగి, ఎప్పుడో కరువు ముద్రపడ్డ ఈ నేల పామ్ ఆయిల్ సాగుకు అనుకూలమైంది. 2018లో గాలిలో తేమశాతం తక్కువని చెబుతూ కేంద్రం అనుమతించని ఈ ప్రాంతం 2021లో సాగుకు అనువుగా మారింది 2022లో మొదటి మొక్క నాటినప్పటి నుండి ఒక్కో రైతుని గుర్తించి, ఒక్కో ఎకరంలో సాగు పెట్టించాం. ఈ ఫ్యాక్టరీలో 100 టన్నుల గెలలకు 20 టన్నుల ఆయిల్ లభించడం రైతులకు అదనపు లాభం అందిస్తుంది. గోద్రెజ్, నవభారత్, పతంజలి వంటి కంపెనీలు ఈ టెక్నాలజీని చూసి ఆశ్చర్యపోతున్నాయి. విత్తనం నాటింది బీఆర్ఎస్, కానీ పండ్లు తినటానికి కాంగ్రెస్ సిద్ధమవుతోంది ఈ ఫ్యాక్టరీ కోసం చెమట చిందించినది ప్రజలకు తెలుసు. మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం వస్తే ప్రతి జిల్లాకు పామ్ ఆయిల్ ఫ్యాక్టరీలు ఏర్పాటు చేస్తారు అన్నారు రైతులు లాభదాయకమైన పామ్ ఆయిల్ పంటను విస్తృతంగా సాగు చేయాలని హరీష్‌రావు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల సోమిరెడ్డి, దువ్వల మల్లయ్య, వేముల వెంకట్ రెడ్డి,బిఆర్ఎస్ నంగునూరు మండల అధ్యక్షుడు అనగోని లింగం గౌడ్, పిఏసిఎస్ చైర్మన్లు కోల రమేష్ గౌడ్ ,ఎల్లంకి మైపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





## మోడల్ స్కూల్ విద్యార్థులకు వృత్తి విద్యపై ఇంటర్న్ షిప్

- **లహరి కంప్యూటర్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో నిర్వహణ**

**దుబ్బాక, సిద్దిపేట పవర్ సెప్టెంబర్ 22, ప్రతినిధి**

దసరా సెలవులలో భాగంగా దుబ్బాక నియోజకవర్గ కేంద్రంలోని లహరి కంప్యూటర్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ శ్రీహరి ఆధ్వర్యంలో మిరుదొడ్డి మోడల్ స్కూల్ విద్యార్థులకు వృత్తి విద్య పై పది రోజులపాటు నిర్వహించనున్న ఇంటర్నెట్ షిప్ కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృత్తి విద్య నేర్చుకునే విద్యార్థులకు సాధారణ పాఠశాల రోజులతో పాటు సెలవు దినాలలో ప్రత్యేక శిక్షణ అందించడం ద్వారా వారిలో నైపుణ్యత మరింత పెంపొందే అవకాశం ఉందన్నారు. ఇందులో భాగంగా లహరి కంప్యూటర్ ఎడ్యుకేషన్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు 10 రోజులపాటు వృత్యంతర శిక్షణ అందించి శిక్షణ అనంతరం సర్టిఫికెట్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. కావున విద్యార్థులు సెలవుల్లోని సమయాన్ని శిక్షణ కోసం కేటాయించి సద్వినియోగం చేసుకొని విద్యలో ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మిరుదొడ్డి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అర్చన ప్రియదర్శిని, ఒకేషనల్ ట్రైనర్ ప్రభాకర్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వికలాంగుడిపై అసహనం ప్రవర్తించిన జేసీ

- **జేసీ పై చర్యలు తీసుకోవాలి**
- **వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకుల డిమాండ్**

**సిద్దిపేట, సెప్టెంబర్ 22:**పెన్షన్ మంజూరు కోసం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్‌కు వచ్చిన 100 శాతం వికలాంగుడిపై సిద్దిపేట జిల్లా జాయింట్ కలెక్టర్ (జేసీ) దురుసుగా, అసహనంగా ప్రవర్తించారని వికలాంగుల హక్కుల పోరాట సమితి ఉమ్మడి మెదక్ జిల్లా కోఆర్డినేటర్ దండు శంకర్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు మొక్కపల్లి కనకరాజు మెదక్ జిల్లా అధ్యక్షులు బాచుపల్లి పాండు అన్నారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ దుబ్బాక మండలం పెద్ద చీకోడు గ్రామానికి చెందిన నాందిరి రవి అనే వికలాంగుడు, రెండు చేతులు కోల్పోయి పూర్తి స్థాయి (100%) వైకల్య సర్టిఫికేట్ కలిగి ఉన్నారు. ప్రభుత్వ పించన్ పొందేందుకు ఏళ్ల తరబడి ప్రయత్నిస్తున్న రవి, సోమవారం ప్రజావాణిలో అధికారుల దృష్టికి తన సమస్యను తీసుకెళ్లేందుకు కలెక్టరేట్‌కు వచ్చారని తెలిపారు. ఈ సందర్భంగా జేసీ ని కలిసి "సార్, దయచేసి చూడండి. నాకు రెండు చేతులు లేవు. పింఛన్ కావాలి," అని విజ్ఞప్తి చేయగా, జేసీ మాత్రం అసహనం వ్యక్తం చేస్తూ, "పెన్షన్ ప్రభుత్వం ఇచ్చినప్పుడు మాత్రమే వస్తుంది. రాజకీయం చేస్తున్నారా?" అంటూ తీవ్ర స్థాయిలో దబాయించారనీ ఆరోపించారు. వారి విన్నపాన్ని పరిశీలించకుండానే, దరఖాస్తుపై సంతకం చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారనీ అన్నారు. జేసీ తీరు వివక్షతను స్పష్టంగా చూపుతోందని, అధికారిగా సామాన్య ప్రజల సమస్యలపై కనీస సహానుభూతి లేకుండా వ్యవహరించడం బాధాకరమని అన్నారు. వికలాంగుల పట్ల అసహనంగా ప్రవర్తించడం, సమస్యను అర్థం చేసుకోవాలనే ప్రయత్నం లేకుండా రాజకీయ విమర్శలతో బాధితుడిని నొప్పించడమే కాక, దరఖాస్తును పరిశీలించకుండా తిరస్కరించడం బాధాకరం అన్నారు. వికలాంగుల హక్కులను పరిరక్షించేందుకు రూపొందించిన వికలాంగుల హక్కుల చట్టం - 2016 కేవలం పేరుకే మిగిలిపోతున్నదని, నిబంధనలు అమలులో పూర్తిగా విఫలమవుతున్నాయన్నారు. జేసీ తీరుపై చర్యలు తీసుకోవాలని, లేకపోతే ఆయనను బదిలీ చేయాలని జిల్లా కలెక్టర్ హైమావతి తక్షణం జోక్యం చేసుకోవాలని వికలాంగుల హక్కుల సంఘం డిమాండ్ చేసింది. ఈ సమావేశంలో మహిళా అధ్యక్షురాలు ఏం.స్వరూప మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు కుమ్మరి కుమార్ మెదక్ జిల్లా కన్వీనర్ వాసురామ్ మెదక్ జిల్లా గౌరవ అధ్యక్షులు గంగాపురం సంజీవులు, పింఛన్ బాధితుడు నందిని రవి, పాల్గొన్నారు.





## ఉజ్జయిని టెంపుల్ లో దేవి శరన్నవరాత్రోత్సవాలు ప్రారంభం

- **మొదటి రోజు శ్రీబాలత్రిపుర సుందరి దేవి అలంకరణలో అమ్మవారు**

**సికింద్రాబాద్, సెప్టెంబర్ 22 ( సిద్దిపేట పవర్ )** : సికింద్రాబాద్ శ్రీఉజ్జయిని మహాకాళి ఆలయంలో సోమవారం దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ, కమిషనర్ శైలజా రామయ్యర్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. దేవి నవరాత్రోత్సవాలల్లో భాగంగా మొదటి రోజు అమ్మవారు శ్రీబాలత్రిపుర సుందరి దేవి అలంకారణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవాల సందర్భంగా ఆలయంలో ప్రత్యేకంగా అలంకరణలు,దీపాల వెలుగులు, పూలతో అలంకరణలు చేశారు.ఈసందర్భంగా వందలాది మంది భక్తులు ఆలయాన్ని సందర్శించి, అమ్మవార్లను దర్శించుకొని పూజలు చేశారు. ఆలయ ఈవో మనోహర్ రెడ్డి, ఫౌండర్ ఫ్యామిలీ సభ్యుడు రామేశ్వర్ , సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీ లోకి పలువురి చెరిక

**నంగునూరు, సెప్టెంబర్ 22(సిద్దిపేట పవర్)**

సిద్దిపేట జిల్లా నంగునూర్ మండలం నాగరాజుపల్లె గ్రామంలో పలువురు కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దుబ్బుడు శ్రీకాంత్ రెడ్డి ఆద్వర్యంలో సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు సమక్షంలో కాంగ్రెస్ ఇందిరమ్మ కమిటీ సభ్యుడు ప్రభాకర్, రియాజ్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు, జక్కిరెడ్డి, జీవన్ రెడ్డి గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ నాయకులు ఆజ్గర్, ఇమామ్, తదితరులకు బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ ప్రజల గుండెల్లో నిలిచేది గులాబీ జెండానే కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి సాధించిందని, కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాలు అసంతృప్తిగా ఉన్నందున మళ్లీ కెసిఆర్ రావాలని ప్రజలు కోరుకుంటున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముక్కెర మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



## కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో బతుకమ్మ సంబరాలు

**సికింద్రాబాద్, సెప్టెంబర్ 22 ( సిద్దిపేట పవర్ ):**

సికింద్రాబాద్ బన్సీలాల్ పేట డివిజన్ భోలక్ పూర్ లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో సోమవారం బతుకమ్మ సంబరాలు కన్నులపండువగా నిర్వహించారు. చిన్నారి విద్యార్థినులు సాంప్రదాయ దుస్తులతో అలంకరించుకొని, తీరొక్క పూలతో బతుకమ్మలను చేసి, వాటిని స్కూల్ కు తీసుకువచ్చారు. స్కూల్ ఆవరణలో దాండియా ఆడుతూ, బతుకమ్మ పాటలు పాడుతూ, బతుకమ్మ ఆడారు. బతుకమ్మలను అందంగా పేర్చిన వారికి బహుమతులను అందచేశారు. మొదటి బహుమతిని యూకేజీ చదివే స్టూడెంట్ తల్లి స్వప్న,రెండో ప్రైజ్ ను సింధు లకు ప్రధానం చేశారు. స్కూల్ హెడ్మాస్టర్ డా.మంచాల వరలక్ష్మీ, స్కూల్ డైరెక్టర్ డాక్టర్




మంచాల శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సిద్దిపేట బజరంగ్గళ్ నూతన అధ్యక్షుడిగా బైరి మురళీ

**సిద్దిపేట పవర్, సెప్టెంబర్ 22:** తెలంగాణ రాష్ట్ర బజరంగ్దళ్ సమావేశంలో సిద్దిపేట జిల్లా బజరంగ్దళ్ నూతన అధ్యక్షుడిగా బైరి మురళీని నియమించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "హిందూ సమాజంలో చైతన్యం నింపడం ద్వారా దేశ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన భాగ్యనగర్ క్షేత్ర బజరంగ్దళ్ సంయోజకులు కుమార్ స్వామి, రాష్ట్ర బజరంగ్దళ్ అధ్యక్షులు శివరాములకు కృతజ్ఞతలు తెలిపారు.సభకు జిల్లాలోని పలువురు కార్యకర్తలు హాజరై, కొత్త నాయకత్వాన్ని అభినందించారు. భవిష్యత్‌లో బజరంగ్దళ్ కార్యక్రమాలు మరింత ఉత్సాహంగా జరగనున్నట్టు సభ్యులు తెలిపారు.



## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**కొమురవెల్లి, సెప్టెంబర్ 22 (సిద్దిపేట పవర్)** కొమురవెల్లి మండలం గౌరాయిపల్లి గ్రామానికి చెందిన పెద్ది మధుసూదన్ రెడ్డి మరణించిన విషయం తెలుసుకొని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి, మధుసూదన్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు..ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ మధుసూదన్ ఆత్మ కి శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి అని, భవిష్యత్తులో ఆ కుటుంబానికి అండగా ఉంటానని తెలిపారు.. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గీస బిక్షపతి, మాజీ ఎంపీపీ తలారి కిషన్, BRR ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్ రెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

- **సుందరీ దేవి అవతారంలో భక్తులకు దర్శనం**

**నంగునూరు, సెప్టెంబర్ 22(సిద్దిపేట పవర్)**

సిద్దిపేట జిల్లా, నంగునూరు మండలం, కొండంరాజుపల్లి గ్రామంలో గల శ్రీ కనకదుర్గాదేవి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమైనాయి. శరన్నవరాత్రి ప్రథమ దినోత్సవ సందర్భంగా అమ్మవారు బాలాత్రిపుర సుందరీ దేవి అవతారంలో భక్తులకు దర్శనం ప్రతి సంవత్సరము అమ్మవారి దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడతాయి అని, ఈ శరన్నవరాత్రి ఉత్సవాలలో అమ్మవారు వివిధ రూపాల్లో దర్శనమిస్తుందని, విజయదశమి రోజున అమ్మవారి పల్లకి సేవ, శమి పూజ మరియు కలశ ఉద్వాసన కార్యక్రమాలు ఉంటాయని ఆలయ అర్చకులు బ్రహ్మశ్రీ నారోజు సురేష్ ఆచార్యులు తెలియజేశారు. ఈ పూజా కార్యక్రమంలో గ్రామ పెద్దలు,యువకులు, మహిళా మణులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.



# వైద్య శిబిరానికి విశేష స్పందన

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి :**

స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం జగదేవపూర్ మండలంలో తిగుల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరానికి గ్రామస్తులతో పాటు పలు గ్రామాల ప్రజలు, రోగులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. వైద్య శిబిరంలో ఎనిమిది రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రి వైద్యుడు రాజశేఖర్ మాట్లాడుతూ వైద్య శాఖ ఆదేశాల మేరకు తిగుల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. వైద్య శిబిరంలో పిల్లలకు, మహిళలకు, చర్మ వ్యాధిగ్రస్తులకు, కంటికి సంబంధించిన పరీక్షలు, చెవి, ముక్కు, గొంతు, పళ్ల, మానసిక సంబంధిత వైద్య పరీక్షలతో పాటు జనరల్ వైద్య పరీక్షలు చేశామని తెలిపారు. వైద్య పరీక్షలు నిర్వహించి ప్రతి ఒక్కరికి ఉచితంగా మందులను పంపిణీ చేసినట్లు వివరించారు. వైద్య శిబిరానికి సుమారు 300 మంది పైగా హాజరైనట్లు చెప్పారు. కార్యక్రమంలో వైద్యులు హిమాబిందు, మహేష్, శ్వేతారెడ్డి, రాకేష్, కళ్యాణ్, హారిక, సంధ్య, తిరుపతిరెడ్డి, స్టాలిన్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# సీఎం సహాయ నిధి నిరుపేదలకు వరం

- **బిజీ వెంకటాపూర్ గ్రామ యువ నాయకులు చెక్కల పరమేశ్వర్ ముదిరాజ్**

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి :** జగదేవపూర్ మండలం బిజీ వెంకటాపూర్ గ్రామానికి చెందిన కొంతం దర్శనం హాస్పిటల్ లోచేరగా అధిక ఖర్చులుకాగా గ్రామ యువ నాయకులు చెక్కల పరమేశ్వర్ ముదిరాజ్ దృష్టికి తీసుకెళ్లగా సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా ఉమ్మడి మెదక్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి సహకారంతో సీఎం ఆర్ యఫ్ చెక్కు కొంతం దర్శనంకి 60 అరవై వేల రూపాయలు మంజురైయ్యాయి.లబ్ధిదారునికి ఇట్టి చెక్కును గ్రామ యువ నాయకులు చెక్కల పరమేశ్వర్ ముదిరాజ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా దర్శనం కుటుంబ సభ్యులు ఈ చెక్కు మంజూరులో ప్రత్యేక చొరవ చూపిన ఎమ్మెల్సీ యాదవ రెడ్డి కి, గ్రామ యువకుడు చెక్కల పరమేశ్వర్ ముదిరాజ్ కి కృతజ్ఞతలు తెలిపినారు. వీరితో పాటుగా ఈకార్యక్రమంలో గ్రామ యువకులు రాజు, మల్లేశం, కర్ణకార్, సుధాకర్, గణేష్,రమేష్, కిషోర్ , బాలరాజు,వెంకటేష్ మల్లేశం, రూపేష్,నందు సుదర్శన్ నర్సింలు ఉపేందర్ గణేష్ హరీష్ వెంకటేష్ బాల్ నర్సు,బోయిని వెంకటేష్,వంశీ,తదితరులు ఉన్నారు.



# స్థానిక ఎన్నికలకు నేను సిద్ధం

- **చేపూరి పరుశరాములు గౌడ్ మాజీ సర్పంచ్ గంభీర్ పూర్**


**దుబ్బాక సిద్దిపేట పవర్ సెప్టెంబర్ 22 ప్రతినిధి**



సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం గంభీర్ పూర్ గ్రామంలో బిసి రిజర్వేషన్ వస్తే పోటీకి సిద్ధం బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్య కోసం నేను సైనికుల పనిచేస్తానని నేను మనస్ఫూర్తిగా భగవంతుని ప్రార్థిస్తున్నాను. ప్రజల కోసం గ్రామంలో డబల్ బెడ్ రూములు మన గ్రామంలో 60 డబల్ బెడ్ రూములు తెచ్చిన ఘనత ప్రజల కోసం ఎల్లప్పుడూ మీ అందుబాటులో ఉంటూ మీకోసం సమస్యలు తీర్చడమే మన లక్ష్యంగా పెంచుకున్న. నూతన గ్రామపంచాయతీ కావాలనే తపనతో ముందుకు సాగాని మళ్లీ నాకు అవకాశం ఇస్తే మరొక్కసారి గెలిచి మీకు సేవ చేస్తానని గ్రామ ప్రజలను కోరుతున్నా. రాబోయే ఎన్నికల్లో గెలిస్తే మన ఊరు ప్రతి వాడ గల్లిసిసి రోడ్లు మురికి కాలువ నిర్మించి ప్రతి కుటుంబానికి ఎల్లప్పుడూ అండదండాలతో ఉంటానని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను మన బస్టాండ్ నుంచి సౌడలమ్మ గుడి వరకు బీటీ రోడ్డు నిర్మించాం మాజీ ఎమ్మెల్యే సోలిపేట రామలింగ రెడ్డి ఆధ్వర్యంలో నిర్మించుకున్నాం. మన ఊరు అభివృద్ధి కావాలంటే యువత కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభివృద్ధి చేసి నాయకుడు కావాలి మాయమాటలకు మోసపోతే ఓటును అమ్ముకునే రోజులుగా ప్రజలు గుర్తించి మనకు తగిన గుణపాఠం చెప్తారని గతంలో ప్రభుత్వాన్ని మార్చిన ప్రజలు ఇప్పటికైనా మన గ్రామపంచాయతీ మనం ప్రజలందరం మంచి నాయకున్ని ఎంచుకొని గ్రామపంచాయతీ అభివృద్ధి చేసే లక్షణాన్ని పెంచుకొని గతంలో పనిచేసిన నాయకులను చూసి ఓటు వేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను

# సైబర్ మోసానికి గురై రూ.50 వేలు కోల్పోయిన బాధితుడు...

**సిద్దిపేట పవర్, దుబ్బాక, సెప్టెంబర్ 22:** వాహనానికి సంబంధించిన పెండింగ్లో ఉన్న చలానాలను కట్టేందుకు సెల్ ఫోన్ లో యాప్ ను ఇన్స్టాల్ చేసుకున్న వ్యక్తి సైబర్ మోసానికి గురై, రూ.50వేలు కోల్పోగా, వెంటనే స్పందించిన పోలీసులు,నిందితుడి ఖాతాలోని రూ.28 వేలను ఫ్రీజ్ చేసిన ఘటన దుబ్బాక మండలం రామక్కపేట గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. మండలంలోని రామక్కపేట గ్రామానికి చెందిన రుద్రోజు శ్రీనివాస్ అనే వ్యక్తి వడ్రంగి పనిచేస్తుండేవాడు.ఈ నెల 3వ తేదీన తన వాట్సప్ కు వచ్చిన ఆర్టిఏ చలాన్ ఏపీకే యాప్ ఫైల్ ను చూసి, వాహనానికి సంబంధించి పెండింగ్లో ఉన్న చలానాను కట్టేందుకు ఆ యాప్ ను ఇన్స్టాల్ చేసుకున్నాడు. అనంతరం కొంత సమయం తర్వాత యాప్ను తొలగించాడు. మరుసటి రోజు బ్యాంకుకు వెళ్లి తన ఖాతాను పరిశీలించగా, దానిలో రూ. 50వేల తగ్గిపోయాయి. వెంటనే స్పందించిన బాధితుడు 1930కు కాల్ చేసి, సైబర్ పోలీసులకు సమాచారం అందించాడు. వారు ఖాతాను ఫ్రీజ్ చేయడంతో రూ.28,276లను నిలుపుదల చేశారు. అనంతరం బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు దుబ్బాక పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ కీర్తిరాజ్ మాట్లాడుతూ... సెల్ ఫోన్ లోకి బ్యాంకింగ్ పేరుతో వస్తున్న మెసేజ్లకు గాని, సామాజిక మాధ్యమాల్లో వచ్చే ఏపీకే ఫైల్స్ గాని ఎట్టి పరిస్థితులలో ఇన్స్టాల్ చేసుకోవద్దని సూచించారు. బాధితులు సైబర్ మోసాల గురైతే, తక్షణమే 1930కి సమాచారం అందించాలన్నారు.



# ప్రశాంతంగా నవ రాత్రులు జరుపుకోవాలి

**సిద్దిపేట పవర్, సిద్దిపేట అర్బన్:** ప్రశాంతమైన వాతావరణంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలి. అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజించాలి. వర్షాలు పడుతున్నందున మండపాలల్లో ఏర్పాటు చేసే విద్యుత్ దీపాల విషయంలో జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. జిల్లాలో దుర్గామాత మండపాలు ఏర్పాటు చేసే ఆర్గనైజర్ లకు, మండపాల నిర్వాహకులకు, కార్యవర్గ సభ్యులకు పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ తెలిపారు. పాటించవలసిన నియమ నిబంధనల గురించి తగు సూచనలు చేశారు. దుర్గామాత ప్రతిష్టచాలనుకునే వారు సంభందింత పియస్ నుండి అనుమతి తీసుకోవాలి. ఎలక్ట్రిసిటి డిపార్ట్మెంట్ వారి అనుమతి తీసుకోవాలి, దుర్గామాత మండపం రోడ్డు ప్రక్కన గాని ఖాళీ స్థలంలో గాని నిర్మించాలి. విగ్రహం యొక్క స్టేజి కింద ఎలాంటి వస్తువులు ఉంచరాదు మండపాల వద్ద తగినంత సంఖ్యలో సత్ప్రవర్తన కలిగిన వాలంటీర్లను ఉండాలి, అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులను క్రమబద్ధీకరించే విధంగా చూడవలెను. దుర్గామాత మండపాలను మంచి నాణ్యత కలిగిన వస్తువుల తో ఏర్పాటు చేయవలెను మండపం మూడు వైపులా టార్పాలిన్ తో కప్పవలెను. మండపాలకు నాణ్యత కలిగిన వైరుతో కరెంట్ కనెక్షన్ ఇవ్వవలెను. వివాదాస్పద ప్రదేశాలలో మండపాలు ఉండకూడదు. ట్రాఫిక్ కు ఎలాంటి అంతరాయం కలిగించరాదు. దుర్గామాత మండపం వద్ద ముగ్గురు వాలంటీర్లు 24 x7 తప్పకుండ కాపలా ఉండాలని ఉండాలని సూచించారు. మండపాలలో అసాంఘిక కార్యకలాపాలకు తావివ్వకుండదు. మండపాల వద్ద టపాకాయలను ఇతర మందుగుండు సామాగ్రిని ఉంచరాదు. మండపం దగ్గర పూజా సమయాలలో భక్తుల వాహనాలను సరైన పద్ధతిలో పార్కింగ్ చేయాలి. దుర్గామాత విగ్రహాల కమిటీ మెంబర్ల పేర్లు అడ్రసు, సెల్ఫోన్ నంబర్లు పోలీసు స్టేషన్ లో ఇవ్వాలి. ప్రార్థన నమాజ్ సమయంలో లౌడ్ స్పీకర్లు వాడరాదు. విగ్రహాల దగ్గర బాక్స టైప్ స్పీకర్లను మాత్రమే వాడాలి ముందుగా పర్మిషన్ తీసుకోవాలి. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఉదయం 0600 గం: ల నుండి రాత్రి 10:00 గం లవరకు స్పీకర్లను మాత్రమే వాడాలి. స్పీకర్ సౌండ్ మోతాదులోనే ఉండాలి. ఇతరులకు ఇబ్బంది కలుగకుండా చూడాలి. భక్తికి సంబంధించిన పాటలు మాత్రమే వేయాలి. లౌడ్ స్పీకర్లు విద్యాలయాలకు, ఆసుపత్రులకు, ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలకు ప్రార్థన మందిరాలకు, ఇబ్బంది కలిగే విధంగా ఉండరాదు. దుర్గామాత మండపము నాణ్యమైన వస్తువులతో ఏర్పాటు చేయాలి. చుట్టూ బ్యారికేటింగ్ కట్టాలి. మండపాల వద్ద వాటర్ డ్రమ్ము, ఇసుక తప్పకుండా ఉంచవలెను. మద్యం సేవించకూడదు. మద్యం తాగి మండపాల వైపు రాకూడదు. మహిళల పట్ల మర్యాదపూర్వకంగా మెలగాలి. మండపాలలో, చుట్టూ తగినంత వెలుతురు ఉండేలా చూడాలి. విద్యుత్ పోయిన సమయాల్లో టార్చ్ లైట్లు లేదా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు విధిగా ఏర్పాటు చేసుకోవాలి. రెచ్చగొట్టే పోస్టర్లు గాని, బ్యానర్లు గాని, కరపత్రాలను గాని పంచకూడదు, అంటించకూడదు. మండపాల వద్ద కొత్త వ్యక్తులు సంచరించినచో, ఎలాంటి సమాచారమైన పోలీసు వారికి విధిగా తెలియపరచాలి. సోషల్ మీడియాలో వచ్చే అనవసర వదంతులను, పుకార్లు నమ్మరాదు.విగ్రహ ప్రతిష్ట నుండి మొదలుకొని నిమజ్జనం వరకు సంబంధిత ఆర్గనైజర్స్ పూర్తి భద్యత వహించవలెను. పెద్దలు నిర్ణయించిన తేదీ లోపల నిమజ్జనం పూర్తి చేయాలి. విగ్రహాలు ఏర్పాటు చేసిన వారు మండపాల వద్ద విధిగా ఒకటి లేదా రెండు సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. ఎటువంటి చిన్న సమాచారం ఉన్నా మీ దగ్గరలోని పోలీసులకు తెలుపండి లేదా



డయల్ 100 కు సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100 ఫోన్ చేసి తెలుపగలరు. ప్రతి దుర్గామాత మండపాల దగ్గర విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలి పోలీసు అధికారులు తనిఖీకి వచ్చినప్పుడు అందులో రాసి సంతకం చేస్తారు. దుర్గామాత మండపాలు యొక్క పూర్తి వివరాలు నిమజ్జనం కొరకు ఏ రోజు ఎక్కడికి ఏ మార్గం ద్వారా తీసుకున్నారని సమాచారం సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు ముందుగానే తెలుపండి. ప్రజల సౌకర్యం కొరకు పోలీసు నిఘా ఏర్పాటు చేయడం జరిగినది. నిర్వాహకులు మరియు ప్రజలు పోలీస్ వారి సలహాలు సూచనలు పాటిస్తూ ప్రశాంతంగా దుర్గామాత పండుగ మరియు నిమజ్జనం జరుపుకోవాలని సూచించారు. పోలీసు వారి సలహాలు సూచనలు పాటించి ప్రశాంతమైన వాతావరణంలో, ఆనందోత్సవాల మధ్య దుర్గమాత ఉత్సవాలు జరుపుకొని, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. దుర్గామాత విగ్రహాల భద్రతకై ప్రత్యేక చర్యలు తీసుకోవడం పాటు, పోలీస్ స్టేషన్ల వారిగా నెలకోల్పబడిన విగ్రహాల సమాచారంను సులభంగా గుర్తించేందుకుగాను పోలీస్ స్టేషన్లవారిగా ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలకు సంబంధించిన పూర్తి సమాచారన్ని తెలుసుకోవడం కోసం దుర్గామాత విగ్రహాలను జీయోట్యాగింగ్ ద్వారా గూగుల్ మ్యాప్లకు అనుసంధానం చేయడం జరుగుతోంది. విగ్రహాలను జీయో ట్యాగింగ్ చేసేందుకుగాను పోలీస్ అధికారులు తమ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన విగ్రహాల వద్దకు బ్లూకోల్ట్స్ లేదా పెట్రోలింగ్ పోలీస్ సిబ్బంది వెళ్ళి విగ్రహాలను నేలకోల్పబడిన ప్రదేశం, ఏర్పాటు చేసిన వ్యక్తుల సంబంధించిన పూర్తి సమాచారంతో పాటు వారి సెల్ఫోన్ నెంబర్లతో కూడిన పూర్తి సమాచారాన్ని సేకరించిన విగ్రహం ఏర్పాటు చేసిన ప్రదేశం నుండే పోలీస్ సిబ్బంది వద్ద వున్న ట్యాబ్లో జీయోట్యాగింగ్ చేయడం జరుగుతుంది.

## మోడీ అనుకుంటే కుదరదు..
# జీఎస్టీ నష్టం కేంద్రమే భరించాలి

**సిద్దిపేట పవర్, హైదరాబాద్ :**

దేశవ్యాప్తంగా ఇవాళ్టి నుంచి అమల్లోకి వచ్చిన జీఎస్టీ సంస్కరణలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్రం జీఎస్టీని సవరించడంతో రాష్ట్రానికి దాదాపు రూ.7 వేల కోట్లు ఆదాయం తగ్గిందని రాష్ట్రానికి జరిగే ఈ నష్టాన్ని కేంద్రమే పూడ్చాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా నిర్ణయం తీసుకుని రాష్ట్రాలపై భారం వేయడం సరికాదని, వచ్చే ఐదేళ్లపాటు కేంద్రం వయబులిటీ గ్యాప్ ఫండ్ ఇవ్వాలన్నారు. ఇవాళ హైదరాబాద్ లోసీఎం రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులతో కలిసి సింగరేణి కార్మికులకు దసరా బోనస్ ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి.. వస్తున్న ఆదాయం ప్రకారం రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక సిద్ధం చేసుకున్నామని ఇప్పుడు ఈ నిర్ణయంతో నష్టం జరుగుతోందని చెప్పారు. జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలోనూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రాష్ట్రానికి ఏర్పడే నష్టంపై నివేదిక కూడా ఇచ్చారని వెల్లడించారు. జీఎస్టీ చట్టం తెచ్చిన సమయంలో 14 శాతం ఆదాయం తగ్గిన రాష్ట్రాలకు వయబులిటీ గ్యాప్ ఫండ్ ఎలా ఇచ్చారో ఇప్పుడు కూడా అలాగే వీజీఎఫ్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇది కేంద్ర ప్రభుత్వం బాధ్యత అని, అంతే తప్ప మేము నిర్ణయాలు తీసుకుంటాం మీ చావు మీరు చావండి అని మోడీ అనుకుంటే అది మంచిది కాదన్నారు. రాష్ట్రానికి వస్తున్న నష్టంపై డిప్యూటీ సీఎం రాస్తారని దాన్ని కిషన్ రెడ్డి కేంద్రం వద్దకు తీసుకువెళ్లి నష్టాన్ని భర్తీ చేయించాలని డిమాండ్ చేశారు.




**కాంట్రాక్టు కార్మికులకు బోనస్ పెంపు:**

కార్పొరేట్ కంపెనీలతో పోటీ పడేలా సింగరేణిని తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో సింగరేణి కార్మికుల పోరాటాన్ని చరిత్ర ఎప్పటికీ మరువదని, రాష్ట్ర సాధన ప్రక్రియలో ప్రత్యేక పాత్ర పోషించిన సింగరేణి కార్మికులను మా పార్టీ, ప్రభుత్వం ఎప్పటికీ గుర్తిస్తూనే ఉంటుందన్నారు.సింగరేణిని లాభాల బాటలో నడిపించేందుకు కార్మికులు ఎంతో కృషి చేస్తున్నారని అందుకే సింగరేణి లాభాలలో కార్మికులకు వాటాలు పంచాలని మా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని చెప్పారు. సింగరేణి మొత్తం ఆదాయం రూ.6394 కోట్లు అని ఇందులో రూ.4,034 కోట్లు భవిష్యత్ పెట్టుబడులకు కేటాయించామని చెప్పారు. రూ. 12360 కోట్లు నికర లాభాలు వచ్చాయి. అందులో 34 శాతం రూ.819 కోట్లు పర్మినెంట్ కార్మికులకు బోనస్ కోసం కేటాయించినట్లు తెలిపారు. గతేడాది కాంట్రాక్టు కార్మికులకు రూ.5000 బోనస్ ఇచ్చామని ఈసారి రూ. 500 పెంచి రూ. 5,500 అందిస్తున్నామన్నారు.

# 'కేటీఆర్ కూడా అక్కడే కార్లు కొన్నారు'..

**సిద్దిపేట పవర్, హైదరాబాద్ :**

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కి బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బండి సంజయ్వి చిల్లర మాటలు అని మండిపడ్డారు. ఆయన కార్లు ఏ షోరూంలో కొనుగోలు చేశారో.. కేటీఆర్ కూడా అక్కడే కొనుగోలు చేశారని చెప్పారు. సెకండ్ హ్యాండ్ కార్లు ఎవరైనా కొంటారు.. ఇదేనా బండి సంజయ్ గొప్పగా కనిపెట్టింది అని విమర్శించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అసలు బ్రెయినే లేదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. కృష్ణానదిలో జలాల్లో వాటాలపై చర్చకు తాము సిద్ధమని ప్రకటించారు.

కాగా, అంతకుముందు కేటీఆర్పై బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ అక్రమంగా తెచ్చిన లగ్జరీ కార్లపై నడుస్తుందా? అంటూ విమర్శలు గుప్పించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా కేటీఆర్కి పలు ప్రశ్నలు సంధించారు. లగ్జరీ కార్ల స్కామ్ నిందితుడు బషరత్ ఖాన్ దిగుమతి చేసిన ల్యాండ్ క్రూజర్లలో కేటీఆర్ ఎందుకు తిరుగుతున్నారని బండి సంజయ్ నిలదీశారు. ఆ కార్లు కేసీఆర్ కుటుంబానికి సంబంధించిన కంపెనీల పేర్లతో ఎందుకు రిజిస్టర్ అయ్యాయని ప్రశ్నించారు. మార్కెట్ ధర చెల్లించారా? లేక తక్కువగా చూపించి కొనుగోలు జరిగిందా? అని బండి సంజయ్ అన్నారు. పేమెంట్లు బినామీ పేర్లతో ఉన్నాయా? నకిలీ ఆదాయమా? లేక మనీలాండరింగ్ ద్వారానా? అని ప్రశ్నించారు. ఇందులో నిజాలు బయటకు రావాలని, సంబంధిత శాఖలు విచారణ జరపాలని డిమాండ్ చేశారు. తాజాగా బండి సంజయ్ కామెంట్స్కు జగదీష్ రెడ్డి స్పందిస్తూ కౌంటర్ ఇచ్చారు.



## గాంధీ ఆసుపత్రి ని సందర్శించిన
# గుజరాత్ రాష్ట్ర వైద్య బృందం

**సికింద్రాబాద్, సెప్టెంబర్ 22 ( సిద్దిపేట పవర్ ):**

ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ గుజరాత్ తరుపున వైద్య బృంద సభ్యులు సోమవారం ఉదయం గాంధీ ఆసుపత్రి ని సందర్శించారు. మాత శిశు విభాగం లో సాధారణ ప్రసవాలు చేస్తున్న విధానం, ప్రభుత్వ ఫెర్టిలిటీ సెంటర్ , ఓపి విభాగంలను పరిశీలించారు. ఉత్తమ పద్ధతులను అమలు చేస్తున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వాణి గాంధీలో చేపడుతున్న వైద్య విధానాలు, పేషంట్ల కు అందించే వైద్యం తదితర అంశాలపై వారికి వివరించారు. వైద్య విధానం సత్ఫలితాలు ఇస్తున్నట్లు తెలిపారు. గుజరాత్ వైద్య బృంద సభ్యులు మాట్లాడుతూ.. నూతన వైద్య విధానాలు ,వాటి అమలు సాధ్యాసాధ్యాలు అధ్యయనం చేసేందుకు వచ్చినట్లు తెలిపారు. ఆర్ఎంఓలు డాక్టర్ రజని, డాక్టర్ కళ్యాణ్, డాక్టర్ సుధార్ సింగ్, డాక్టర్ తరుణం, గైనకాలజీ విభాగం డాక్టర్స్ గుజరాత్ నుండి వచ్చిన వైద్యులు డాక్టర్ వీణా అయ్యర్, డాక్టర్ నేతల్ పటేల్ , డాక్టర్ మౌనిక పాల్గొన్నారు




# రేవంత్ ఇకనైనా ఆపు..
## పేదల జోలికొస్తే మాడి మసైపోతావ్..



- **హైడ్రా కూల్చివేతలపై ఈటల హెచ్చరిక**

**సిద్దిపేట పవర్, హైదరాబాద్ :**



రేవంత్ ఇకనైనా ఆపండి.. పేదల జోలికి వస్తే మాడి మసి అవుతారని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ హెచ్చరించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారంలో ఎంపీ ఈటల పర్యటించారు. హైడ్రా కూల్చిన ఇళ్లను పరిశీలించిన ఆయన బాధితులను పరామర్శించారు. అనంతరం ఈటల రాజేందర్ మీడియాతో మాట్లాడుతూ.. డబుల్ బెడ్ రూమ్ దేవుడు ఎరుగు 40 ఏళ్లుగా ఇక్కడే బ్రతుకుతూ.. పని చేసి బతికే పేదవారి ఇల్లు కూల్చారని మండిపడ్డారు. దేశం ఇంకో దేశం మీద దాడి చేసినట్టు దొంగ దెబ్బ తీసినట్టు.. పదుల సంఖ్యలో జేసీబీలు పెట్టి ఆదివారం వచ్చి కళ్ళ ముందు ఇల్లు కూలగొట్టారని అన్నారు. బ్రోకర్లను ఉరి తీయండి, అరెస్ట్ చేయండి కానీ 40 ఏళ్ల నుంచి ఉంటున్న వారి ఇళ్లను కూలగొట్టి ఆడబిడ్డలకు బతుకమ్మ సంబరాలు లేకుండా చేసి వారి కన్నీటిని చూశారని మండిపడ్డారు. పిల్లల పుస్తకాలు, ఇంట్లో సామాన్లు తొక్కించారు. కన్నీరు మున్నీరు అవుతున్నా కనికరించలేదు.. నిజాంలు, రాజులు కూడా ఇంత మూర్ఖంగా ప్రవర్తించ లేదని మండిపడ్డారు. హైడ్రా మీకు దమ్ముంటే ప్రభుత్వం స్థలంలో బిల్డర్లు, నాయకుల ఆక్రమణలు తొలగించాలని సవాల్ చేశారు.

300 ఎకరాలు, రూ. 15 వేల కోట్ల కాపాడిన అంటున్నారు.. ఇక్కడ ఉంది 300 గుడిసెలు, ఇల్లు మాత్రమే, వాటిని కూలగొట్టి వేల కోట్లు కాపాడామని సోషల్ మీడియా, ట్విట్టర్లో ప్రచారం చేసుకోవడానికి సిగ్గు ఉందా అని ప్రశ్నించారు. రంగనాథ్ ఇక్కడికి వచ్చి చూడు.. శంకర్ హిల్స్ లాంటివి, వంద కోట్ల ఎకరా ఉన్న భూములు కబ్జా పెడితే పట్టించుకోరు.. నోరు లేని వారిని, దిక్కు లేని వారిని, పేదరికంలో మగ్గుతున్న వారికి కన్నీళ్లు పెట్టిస్తే నీకు మంచి జరగదన్నారు.

వీరు పరాయి వారు కాదని, పాకిస్తాన్ బంగ్లాదేశ్ వాళ్లా ? భారత మాత బిడ్డలు కాదా? అని ప్రశ్నించారు. బ్రోకర్ల ఉంటే అరెస్ట్ చేయాలని, వారి నుంచి డబ్బులు రికవరీ చేయాలని అన్నారు. కానీ పెదల జీవితాలతో ఆడుకోవద్దని, వారి మీద ప్రతాపం చూపొద్దన్నారు. ఇదేనా నీ ఇందిరమ్మ రాజ్యం.. రూ. 2500 ఇవ్వలేదు.. డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వలేదు కానీ ఉన్న గూడు చెదరగొడుతున్నారని సీఎంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వం వెంటనే కూలగొట్టిన వారికి ఇళ్లు కట్టించి ఇవ్వాలని, ప్రభుత్వ భూములు పేదలకు దక్కాలని డిమాండ్ చేశారు.